# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధ వారము, జూన్ 23, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III నంబరు -- 3

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 2

## WEDNESDAY, THE 23rd JUNE, 2004

**12 L.A. I (II) S. VOL-- III No. - 3**

2 - Ashada , 1926 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు మూడవ రోజు )

**బుధ వారము, జూన్ 23, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**23-6-2004**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్.

4. 2004-2005 వ సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

------------

## సభా కార్యక్రమము

MR. SPEAKER: I have received Adjournment Motion given notice by Sri N. Chandrababu Naidu garu and others regarding the issue of child labour with particular reference to the accident occured to the vehicle No. AP28-1536 engaged by Sanghi Spinning Industries in which child labour were travelling on 16th June, 2004 is dis-allowed. You come in other form.

శ్రీ ఇ. దయాకర్ రావు(వర్ధన్నపేట): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్.

MR. SPEAKER: I do understand the importance of it. You come in other form. Definitely I will allow it.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి(నాగర్‌కర్నూల్): అధ్యక్షా, బాల కార్మికుల గురించి .....

MR. SPEAKER: You come in other form. I will allow.

శ్రీమతి పడాల అరుణ(గజపతినగరం): అధ్యక్షా, ఈ విధంగా చేయడం బాగుండదు.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: బాల కార్మికుల గురించి మాట్లాడండి.

MR. SPEAKER: You please come in some other form. I will definitely allow.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్.

MR. SPEAKER: You can come in some other form. I will allow you.

SRI N. JANARDHAN REDDY: అధ్యక్షా, మీరు అవకాశం ఇవ్వాలి.

MR. SPEAKER: Please come in some other form. I will definitely allow.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: మీరు వేరే ఫార్మ్‌లో రండి. I will definitely allow it. I will allow it. You come in a different form. You can avail the opportunity.

(INTERRUPTIONS)

MR. SPEAKER: You please come in a different form. I will allow. You have ample time. మీరు వేరే ఫార్మ్‌లో రండి. Please come in different form. I will definitely allow you.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : దయచేసి మాకు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: I will allow you. Please come in a different form.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: I understand your anxiety. Please come in a different form. I will definitely allow. Please understand.

శ్రీ ఇ.దయాకరరావు: అధ్యక్షా, మీరు అవకాశం ఇవ్వాలి. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్.

MR. SPEAKER:: Dayakara Rao garu, you come in different form. I will allow you.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I will allow you. You come in a different form. Please resume your seats. Today is an important day. We have a Budget coming up. Let us save the time. ఈరోజు బడ్జెట్ వస్తుంది. I will give you an opportunity. Please.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: Atchannaidu garu, I will give you opportunity. You come in different form.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I am now going to the Question Hour. Please resume your seats.

శ్రీమతి పడాల అరుణ: అధ్యక్షా, మీరు ఈ విధంగా చేయడం ఏమి బాగా లేదు.

MR. SPEAKER: Please resume your seat. Today is an important day. I will allow you. ఈరోజు బడ్జెట్ ఉంది. I understand your anxiety. I will allow you. You come in a different form. Please.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, చట్టం తన పని తాను చెసుకుంటూ పోతుందంటున్నారు. ఏమి చేస్తుంది?

MR. SPEAKER : Janardhan Reddy garu you know. Today is a Budget day. Very important day. ఈరోజు బడ్జెట్ వస్తుంది కదా. I will give you an opportunity.

(INTERRUPTIONS)

MR. SPEAKER: You can in a different form. I will allow you.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : మీరు అవకాశం ఇవ్వాలి.

MR. SPEAKER: You have many options. It is not the end of the day. You come in a different form. I will allow you. Please understand.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, .......

MR. SPEAKER: I am now going to the Question Hour.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Your protest is well registered. Please. Amost five minutes are over.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : 10.45 అంటే 10.30 వరకు ....

MR. SPEAKER: I am now going to the Question Hour. Question No.113 Minister for Social Welfare.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## బి.సి. బాలికల వసతి గృహాలు

ప్రశ్న నెం. 11 (113)

శ్రీ జి. శ్యామ్ సుందర్ శివాజి (సోంపేట)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన బాలికల హాస్టళ్ల సంఖ్య బాలికల దామాషాకు తగినట్లుగా లేని విషయం వాస్తవమేనా?

బి. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

**శాంఘిక సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్)**

ఎ. అవునండీ, 1427 హాస్టళ్లలో బాలికల కోసం 285 హాస్టళ్లను ఉద్దేశించడమయింది.

బి. 17.9.2003 తేదీగల వెనుకబడిన తరగతుల సంక్షేమ (బి2) శాఖ ఎం.ఎస్.నెం 32 జి.ఓ. ద్వారా ఆశ్రమ పాఠశాలలను ఇటీవలనే బి.సి బాలికల హాస్టళ్లలోకి మార్చడమయింది. ఆ విధంగా రాష్ట్రంలో ప్రస్తుతం 326 బాలికల హాస్టళ్లు ఉన్నాయి. ప్రభుత్వం బాలికల విద్యా విషయానికి కట్టుబడి ఉంది. భవిష్యత్తులో బాలికల హాస్టళ్ల సంఖ్యను దశల వారీగా పెంచడమవుతుంది.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Today is the Budget day. మీకు అవకాశం ఇస్తాను. We have time constraint. మీరు వేరే ఫార్మ్‌లో రండి. You come in a different form. I will definitely allow you. Minister garu సమాధానమిస్తున్నారు కదా.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, మాకు అవకాశమివ్వండి.

MR. SPEAKER: Janardhan Reddy garu, you have taken seven minutes. I understand. మీరు వేరే ఫార్మ్‌లో రండి. Dayakara Rao garu please. You will come in a different form. I will allow you. You have already taken seven minutes. ఈరోజు బడ్జెట్ ప్రెసెంటేషన్ ఉంది. Today is the Budget presentation day - Important day. I will allow you. I understand. But there is a limitation in this House. Time is the factor. Today is the importantday. Janardhan Reddy garu please. Dayakara Rao garu please. Please co-operate.

శ్రీ ఇ. దయాకర్ రావు: అధ్యక్షా, ఇంతవరకూ ఏ యాక్షన్ తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్: మీకు అవకాశం ఇస్తాను . I will give you an opportunity.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Shyamsundar Shivaji garu - any supplementary?

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి: అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: నేను మీకు అవకాశం ఇస్తాను. It is an important day కాబట్టి సమయాన్ని వృధా చేయకండి. What more you want to speak. You have to understand my difficulty also. I do understand the importance. చాలా క్వశ్చన్స్ ఉన్నాయి. మీ ప్రశ్నలే చాలా ఉన్నాయి, ఎల్.ఎ.క్యూలున్నాయి. మీకు వాటిపైన సమాధానం కావాలి. మొదటి ప్రశ్న మీదే. మంత్రి గారు దానికి జవాబు చెప్పారు. మీరు ప్రశ్న అడగండి.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, అద్యక్షా, .........

మిస్టర్ స్పీకర్: అది కరెక్ట్ కాదు We have a number of questions. నేను మీకు స్పష్టంగా చెప్పారు. ఈ సమస్య ప్రాధాన్యతను అర్థం చేసుకొని వేరే రూపంలో రండి. I have not totally dis-allowed it. I am asking you to come in a different form. మీరు ఆ సమస్యను హైలైట్ చేయాలంటే వేరే ఫార్మ్‌లో రండి. నేను అవకాశం ఇస్తాను. అవకాశాన్ని ఉపయోగించుకోండి.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Question has already been answered.
ఉ.8.40

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):– భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 24లో బాల కార్మికుల గురించి నిర్దేశించింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :– రాజేశ్వరరావు గారు, ప్రశ్న ప్రాధాన్యతతో నేను విభేధించడం లేదు. I can understand. I am not disputing the importance of the issue. మీరు వేరే ఫారమ్‌లో రండి. మీకు అనుమతిస్తాను. ఈ రోజు సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. సమయం వృధా చేయకండి. దయచేసి కూర్చోండి. Please take your seat. ఇప్పటికే 11ని.ల సమయం వృధా అయిపోయింది. సభ్యుల ఆందోళన నాకు అర్థమయింది. అందుకే మీరు వేరే రూపంలో అడిగితే నేను అలా చేస్తాను. You please come in another form. Ample opportunity is there to raise the issue. Don't pressurise the Chair. I have not totally dis-allowed it. I am going to another question. I have called Mr.Sivaji. If he is not responding to my call, I will go to the next question. You are losing an opportunity in the Question Hour.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్):– అధ్యక్షా, వారు 9 సంవత్సరాలు కిరాతకాలు చేశారు. మీరు దయచేసి సభా సమయాన్ని కాపాడండి.

మిస్టర్ స్పీకర్ :– దయచేసి కూర్చోండి. సభా సమయాన్ని వృధా చేయకండి. క్వశ్చన్ అవర్ నిమిత్తం కేటాయించిన సమయాన్ని కోల్పోతున్నారు. మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిజ్ అలౌ చేశాను. Today is the important day. We have to present the Budget. I will give you opportunity. You cannot insist like this. I have to run the House.

(అంతరాయం )

That could be important for you, but other important issues have to be taken up. I am giving you an opportunity. దివాకరరావు గారు మీరు కూర్చోండి. నేను రెండవ ప్రశ్నకు వెళుతున్నాను. Q.No. 100.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం):- అధ్యక్షా, మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ చాలా ముఖ్యమైనది. దీని ఇంపార్టెన్స్‌ని చూస్తే వాయిలేషన్ ఆఫ్ కాన్స్టిట్యూషన్ గోచరమౌతుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆ బాల కార్మికులకు సరైన మెడికల్ సౌకర్యాలు కూడా అందడం లేదు. ఈ సంఘటన 15వ తేదీన జరిగింది. ఇప్పటి వరకు దీని పైన విచారణ జరగలేదు. ఈ ప్రభుత్వం యాక్షన్ తీసుకొంటుందని ఆశించాను. ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు. బాల కార్మికులు మూడు వేల మంది ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. ఇంతకెంటే ముఖ్యమైన అంశం ఏమి ఉంటుంది అధ్యక్షా.

(INTERRUPTIONS)

MR.SPEAKER : Mike has to be withdrawn. You forced me to withdraw the mike. Mike is withdrawn. I am sorry please. మైక్ ఎందుకు విత్‌డ్రా చేశానో చెపుతాను. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజ్ అలౌ చేశాను. You come in different form. Leader of the Opposition has expressed his view-point. He has been given an opportunity. He expressed his point. You come in different form.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- దీనికంటే ముఖ్యమైన బిజినెస్ ఈ సభలో ఏమి ఉంటుంది. మూడు వేల మంది బాల కార్మికులు ఆ సంస్థలో పనిచేస్తున్నారు. వారు చనిపోతున్నారు. నేను ముఖ్యమంత్రి గార్ని అడుగుతున్నాను. అక్కడ జరుగుతున్న సంఘటనలను ముఖ్యమంత్రి గారు సమర్ధిస్తున్నారా?

MR.SPEAKER : Once Adjournment Motion is dis-allowed you cannot go into the subject.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని అనుమతించండి. ఇంతకంటే ముఖ్యమైన విషయం మరొకటి లేదు. దీనిపై చర్చిద్దాము. ప్రభుత్వం వెంటనే యాక్షన్ తీసుకోవచ్చు. యాక్షన్ తీసుకోడానికి ఎందుకు భయపడుతున్నారు. మీరేమైనా వారితో కొల్యూడ్ అయ్యారా? ఇది బాల కార్మికులకు సంబంధించిన విషయం. మూడు వేల మంది బాలకార్మికులు అక్కడ పనిచేస్తున్నారు. ఆ సంస్థపై యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అంశాన్ని అడ్మిట్ చేయండి. అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై డిస్కస్ చేద్దాం. మేము పూర్తిగా సహకరిస్తాము. ప్రభుత్వం బడ్జెటు ప్రవేశ పెట్టే సమయం వరకు చర్చిద్దాము. అనంతరం బడ్జెట్‌ని తీసుకొందామని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల):- అధ్యక్షా, ఇక్కడ ప్రధానమైన రెండు అంశాలు ఉన్నాయి. స్పీకర్ గారు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిజ్ అలౌ చేసిన తరువాత సబ్జెక్ట్ డీటేల్స్‌లోకి వెళ్లి చర్చించరాదు. మీరు మరో ఫామ్‌లో వారిని రమ్మన్నారు. వారు రాకుండా కాలం వృధా చేస్తే ఎట్లా? ఇది మంచిది కాదు. రెండవ విషయమేమంటే, లోక్‌సభలో ఒక సాంప్రదాయం ఉంది. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిజ్ అలౌ చేసిన తరువాత క్వశ్చన్ అవర్ తరువాత రైజ్ చేయవచ్చు. స్పీకర్ గారు ఈ విషయంలో నిర్ణయం చేయవచ్చు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత, అది ముఖ్యమైన అంశమైతే, క్వశ్చన్ అవర్ తరువాత స్పీకర్ గారి పర్మిషన్‌తో ఆ అంశంపై చర్చించడానికి అనుమతి ఇవ్వవచ్చు. ఈ పద్ధతి అవలంభిస్తే బాగుంటుంది. ఈ రోజు రాష్ట్ర బడ్జెటు ప్రవేశ పెడుతున్నారు. దయచేసి అపోజిషన్ వారు సహకరించాలని కోరుతున్నాను. బాల కార్మికులకు సంబంధించిన అంశమై ఎటువంటి బేధాభిప్రాయాలు లేవు. ఆ సమస్యనుచర్చించాల్సిందే. స్పీకర్ గారు మరో ఫారమ్‌లో రమన్నారు కాబట్టి మీరు వేరే ఫారమ్ లో వస్తే చర్చించవచ్చు. ఈవిధంగా సభను స్టాల్ చేయడం బాగాలేదని తెలియజేస్తున్నాను.

ఉ.8.50

MR. SPEAKER: I have very clearly stated that the Adjournment Motion has been disallowed and I have asked you to come in different form so that I will definitely allow you.

శ్రీ నోముల నర్సింహయ్య : తమరు చెప్పిన ప్రతి డైరెక్షన్‌ను మేము శిరసావహించడానికి సిద్ధంగా ఉన్నాము. శిరసావహిస్తాము. కానీ సబ్జెక్ట్ వాయిదా తీర్మానాన్ని మీరు నిరాకరించిన తర్వాత మళ్లీ దానిని కావాలని గొడవ చేసే సందర్భంగా నేను లిమిట్స్ దాటైనా సరే ఒక మాట తమరి ద్వారా మనవి చేస్తాను. నేను ఒకటి అడుగుతున్నాను. బాల కార్మికులు ఈ నెల రోజులలోనే వస్తే ఖచ్చితంగా ఒక రోజు మొత్తం చర్చ పెట్టాలి. కానీ ఇది ఎలా వుందంటే అంగట్లో దెబ్బలు తిని ఇంటికి పోయి ఆడిన కొట్టినట్లు వుంది నీడి పని. అధ్యక్షా, మీరు చెబుతున్నట్లుగా బీహార్, ఉత్తర ప్రదేశ్‌ల కంటే హీనమైనటువంటి పరిస్థితులు ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నాయి.

## గడ్డి అన్నారం మునిసిపాలిటీలో వరద నీటి కాలువలు

ప్రశ్న నెం .12(100)

శ్రీ మల్‌రెడ్డి రంగా రెడ్డి (మలక్‌పేట)- గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

ఎ. గడ్డి అన్నారం మునిసపాలిటీ కింది నిర్ణయించిన గడువు ప్రకారం వరద ప్రవాహ కాలువల పనులు జరగని విషయం వాస్తవమేనా?

బి. సదరు పనులు మందకొడిగా సాగుతున్నందువల్ల ప్రభుత్వ ఖజానాకు అధిక మొత్తంలో నష్టం కలుగుతున్న మాట కూడా వాస్తవమేనా?

సి. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు ):**

ఎ. అవునండీ.

బి. లేదండీ.

సి. పనులను త్వరితగతిన చేయవలసిందిగా కాంట్రాక్టర్లకు నోటీసులను జారీ చేయడమయింది. అవసరమయిన సహకారాన్ని అందించ వలసిందిగా సర్వీసులను బదిలీ చేయడానికి క్లియరెన్సులను ఇవ్వవలసిందిగా సంబంధిత ఇతర శాఖలైన హైదరాబాదు మహా నగర నీటి సరఫరా, మురుగు పారుదల మండలికి, ఎ.పి.ట్రాన్స్‌కో, బిఎస్.ఎన్.ఎల్. మొదలైన వాటిని కోరడం జరుగుతున్నది.

శ్రీ ఎం . రంగా రెడ్డి : అధ్యక్షా, గడ్డి అన్నారం మునిసిపాలిటీలో పవిత్రమైనటువంటి సాయిబాబా దేవాలయం ఉంది. ఆ దేవాలయం ముందు ఉన్న కాలువ పనులు దాదపు 2, 3 సంవత్సరాల నుంచి జరగడం లేదు. దాని వలన అక్కడి జనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

( అంతరాయం )

MR. SPEAKER: I have already asked you to come in different form.

శ్రీ ఎం. రంగారెడ్డి : మూడు సంవత్సరాల క్రితం పవిత్రమైన సాయిబాబా దేవాలయం ముందు గడ్డియన్నారం గ్రామ పంచాయతీ పనులు జరగడం లేదన్న మాట సభా దృష్టికి తెచ్చాను. ఇంతవరకూ పనులు జరగలేదు. ఆ పనులను ఎప్పటి వరకూ పూర్తి చేస్తారో తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, 80 శాతం పనులు పూర్తయ్యాయి. ఆగస్టులో స్టేజి వన్ పనులు పూర్తి చేస్తున్నాము. 1,2,3 ప్యాకేజీ పనులు డిసెంబరులో పూర్తవుతాయని మనవి చేస్తున్నాను.

( అంతరాయం)

MR.SPEAKER: The Leader of the Opposition has expressed his view point and I have also very clearly stated that the subject has been closed. I request you to kindly bear with me. I have to complete the business of the House. I request you to please maintain decorum.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీ ద్వారా నేను మనవి చేసేది, వారు ఈ మధ్య 5 సంవత్సరాలు లేరు కాబట్టి వారు మాట్లాడుతున్నారు. ఇదే హౌస్‌లో ఇలాంటి సమస్యలు వచ్చినపుడు ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందో ఈ రోజు ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తున్నదో మీరు అర్థం చేసుకోవాలి. సమస్య పరిష్కారం కావాలంటే ప్రభుత్వాన్ని చెప్పమనండి. ఏ రూపేణా వస్తుందో చెప్పమనండి. కనీసం యాక్షను తీసుకోమనండి. మేము అడిగేది, 3 వేల మంది బాల కార్మికులున్నారు. ఏమి యాక్షను తీసుకున్నారు? తీసుకోలేదా? ఎందుకు తీసుకోలేదు? ఏ రూపంలో రావాలో చెప్పండి. ఈ హౌసులో చెప్పాల్సిన బాధ్యత లేదా? చాలా దురదృష్టం. కనీసం మీరైనా చొరవ తీసుకుని ఎప్పుడిస్తారో చెప్పమనండి. అలా కాకుండా ఏదో రూపంలో రమ్మనండి అంటే కాలయాపన చేయడం కోసం ఈ ఇష్యూను పోస్టుపోన్ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. కనీసం 25వ తారీఖున ఎడ్మిట్ చేస్తారా? షార్టు డిస్‌కషను పెట్టండి. దయచేసి అర్థం చేసుకోండి. మీరు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. దీనికంటే ముఖ్యమైన సమస్య లేదు. ఇది బాల కార్మికులకు సంబంధించిన విషయం. చదువుకునే పిల్లలను పని చేయించడం ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోతే చెప్పమనండి.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

MR. SPEAKER: I request you to please co-operate with the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : సమస్య పరిష్కారం చేస్తారా చెప్పండి. ఏ విధంగా చేస్తారు? అది కరెక్టు కాదు.

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పేరు. నేను చెబుతున్నాను. ( ఐ హేవ్ టోల్డ్ ..) వేరే ఫాంలో రావాలని చెప్పాను. వారు వేరే ఫాంలో ఎలా రావాలని Leader of the Opposition has asked me that in what form I should come. During Tea-Break, you please send somebody to my chambers, I will advise him in which form you have to come in.

(అంతరాయం)

శ్రీ ఎం. రంగారెడ్డి : అధ్యక్షా, గడ్డి అన్నారం మండలంలో సాయిబాబా దేవాలయం ఉంది. గత మూడు సంవత్సరాల నుంచి వేలాది మంది భక్తులకు ఇబ్బందికరంగా ఉంది. సాయిబాబా దేవాలయం ముందు ప్రవాహ కాలువ పనులు చేయాలి. ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఈ విషయం గురించి మీ దృష్టికి తెచ్చి మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, ప్యాకేజ్ వన్ కార్యక్రమం పూర్తి కావచ్చింది. ఇంకా 25 శాతం పని మాత్రమే పూర్తి కావలసి వుంది. 2, 3 ప్యాకేజ్ పనులు అక్కడ ఉన్నటువంటి కొన్ని అభ్యంతరాల వల్ల , అక్కడ లో టెన్షన్, హై టెన్షన్ కరెంట్ లైన్స్ ఉండటం వల్ల అండర్ గ్రౌండ్‌లో రిలయన్స్, బిఎస్ఎన్ఎల్ అదే విధంగా వాటర్ కనెక్షన్స్‌లో విచ్ఛిన్నత ఉన్నందువల్ల కొంత ఆలస్యం అయినప్పటికీ పనులను తొందరగానే పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయడానికి సంబంధిత అధికారులకు వారి సహాయాన్ని అందించవలసిందిగా వారు కోరడం , వారికి చెల్లించడానికి కావలసినటువంటి ఆయా శాఖలకు సంబంధించిన అధికారుకు ఇవ్వవలసిన డబ్బును కూడా మంజూరు చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: I have made it clear that the subject has already been closed and the closed subject cannot be reopened. Now I am going to the next question. Question No. 60 is postponed at the request of the Member.

(అంతరాయం )

ఉ.9.00

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు: అధ్యక్షా, చాలా తీవ్రమైనటువంటి ఆందోళనలో మిమ్ములను ఇబ్బంది పెడుతున్నందుకు నేను కూడా బాధపడుతున్నాను. అయినప్పటికి ఇబ్బంది పెట్టక తప్పడం లేదు. ఆ సబ్జెక్టులోకి నేను పోవడం లేదు. తమరు ఈ సమస్యయొక్క ప్రాముఖ్యతను గమనించి మరొక రూపంలో చర్చిద్దామన్నారు. స్పీకర్‌గారికి ఇన్‌హెరెంటు పవర్సు ఉన్న విషయం నేను చెప్పనక్కరలేదు. తమరు ఏ రూపంలో ఏ సమయంలో చర్చిస్తారు దయచేసి మనవిచేయండి, సభకు చెప్పండి. మేము ప్రశాంతంగా మీకు సహకరిస్తాము. ప్రభుత్వం అక్కరలేదు, స్పీకర్‌గారు స్వయంగా చెప్పవచ్చు, ప్రభుత్వం సంగతి తరువాత చూసుకోవచ్చు.

మిష్టర్ స్పీకర్: ఈ సమస్య ప్రాధాన్యతను బట్టి లీడర్ ఆఫ్ ద అపోజిషన్ వారి రిక్వెస్టును బట్టి ఏ ఫార్మ్‌లో టేకప్ చేయాలనేది you come in another form, I will allow. ఈ రోజు బడ్జెటు వుంది. ఏ ఫార్మ్‌లో రావాలనేది మీరంతా ఎక్స్‌పీరియన్సు మెంబర్సు ఉన్నారు, మీ ఆప్షన్సు మీ ముందు ఉన్నాయి. I am giving you so much of liberty. మీరు నాలుగు ఆప్షన్సు నాకు చెప్పారు. ఆ 4 ఆప్షన్సులో ఏ ఆప్షన్‌లో మీరు వచ్చినా ఐ విల్ అడ్మిట్. You have to understand my limitations. షార్టు నోటీస్ క్వొశ్చనా, ఎల్ఏక్యూనా, 74, 304 అని అన్నారు. You please come in the form of Short Notice Question, so that I will allow you.

SRI N. KIRANKUMAR REDDY; Mr. Speaker, Sir, it is for the Opposition Party to decide in which form to come. First let them apply. It is not for the Chair to decide.

MR.SPEAKER; I will appreciate that they have got confidence on the Chair.

శ్రీ వై. రామకృష్ణుడు(తుని): తమరు అడ్మిట్ చేస్తామన్నారు, ఏ ఫార్మ్‌లో అయినప్పటికి కూడా అడ్మిట్ చేయడం వేరు, పోస్టు చేయడం వేరు, అడ్మిట్ చేసి పోస్టు చేయకుండా వుంటే.................

మిష్టర్ స్పీకర్: మీరు మళ్లీ జవాబు చెప్పించే బాధ్యత నాది అంటారు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, నేను అడ్మిట్ చేస్తానని మీరు ఒప్పుకున్నారు, 25కి డిబేట్ వచ్చేటట్లుగా పోస్టు చేయమని రిక్వెస్టు చేస్తున్నాను. ఆ విధంగా చేస్తే బాగుంటుంది.

మిష్టర్ స్పీకర్: ఐ విల్ ఎగ్జామిన్ క్వొశ్చన్ నెం .13 (60) పోస్టుపోన్డు

## రంగారెడ్డి జిల్లాలో చెరువుల నుండి ఇసుక అక్రమ రవాణా

ప్రశ్న నెం .14(101)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ. భూగర్భ జలాల పరిరక్షణకై ఏర్పరిచిన నియమాలను ఉల్లంఘిస్తూ రంగారెడ్డి జిల్లాలోని చెరువులు, జలాశయాలు మున్నగు వాటి నుండి ఇసుకను అనేక మంది వ్యక్తులు అక్రమంగా రవాణా చేస్తున్న విషయం వాస్తవమేనా?

బి. వివిధ శాఖలకు చెందిన అధికారులు రహస్య సమ్మతిలో రంగారెడ్డి జిల్లా షామీర్‌పేట మండలంలో కృత్రిమ ఇసుక ఫిల్టర్లు పనిచేయడం ప్రారంభమైన విషయం కూడా వాస్తవమేనా?

సి. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి)ః**

ఎ. అవునండి.

బి. కొంతమంది వ్యక్తులు షామీర్‌పేట మండలంలోని కొన్ని గ్రామాలలో కృత్రిమ ఇసుక ఫిల్టర్లను నడుపుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఈ విషయంలో ప్రభుత్వ అధికారుల ప్రమేయం వున్నట్లు తెలియరాలేదు.

సి. ప్రమేయం వున్న వారిపై క్రి మినలు కేసులను నమోదు చేయడమయింది. జరిమానా విధించడమయింది. అప్రమత్తంగా వుండి, అట్టి అక్రమ కార్యకలాపాలను నిరోధించాలని ఇ.ఓ. (పి.ఆర్.)లతోపాటు ఎం .ఆర్.ఓ./ఎం .పి.డి.ఓ/పోలీసులకు ఆదేశాలు జారీ చేయడమయింది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, అక్రమ ఇసుక తరలింపు ద్వారా రైతాంగానికి అక్కడక్కడ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న దాంట్లో గ్రామీణ ప్రాంతాలలో గ్రౌండ్ వాటర్ కూడా ఇబ్బంది జరుగుతోంది. చాలా రోజుల నుంచి ఇబ్బంది జరుగుతుంది. దాని మీద ప్రభుత్వ పక్షాన ఏమి చర్యలు ప్రతిపాదించారు. ఏ చర్య తీసుకోబోతున్నారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ఈ ఇసుక బ్యాన్ చేయడం జరిగింది. కేవలం గోదావరి, కృష్ణా, పెన్నా నదుల నుంచి మాత్రమే ఇసుక తీసుకోడానికి వీలుంది . మిగతా చోట్ల ఇసుక తీసుకోడానికి వీలులేదు. ఈ అక్రమ ఇసుక వ్యాపారం తరలింపు

జరగడం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఇప్పటికి 410 కేసులు పెట్టాము, వారి నుంచి 33,20,450 రూపాయలు వసూలు చేయడం జరిగింది. ఇంకా 62 ఫిల్టర్ బెడ్సును ఐడింటింఫై చేయడం జరిగింది. వాటి పైన కూడా కేసులు పెట్టాము. 34 ఫిల్టర్ బెడ్సు డిమాలిష్ కూడా చేయడం జరిగింది. అంతేకాకుండా ఈ అక్రమ రవాణను నిరోధించడానికి మొబైల్ వ్యాన్స్ పెట్టి కొంతమంది అధికారులను బెట్టి నిరంతరం అక్కడ పర్యవేక్షణ కూడా జరుగుతోంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో షామీర్‌పేటలో ఈ ఇసుక తయారికి అక్రమంగా అక్కడ పరిశ్రమ నెలకొల్పారు. అక్కడ ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. దాని మీద ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దాని మీద ఎలాంటి చర్య తీసుకుంటురు? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, అక్కడ 62 ఫిల్టర్ బెడ్సు ఉన్నటువంటి మాట వాస్తవం . ఇప్పటికి అధికారులు 34 డిమాలిష్ చేయడం జరిగింది. పోలీసులు కేసులు కూడా పెట్టడం జరిగింది. సభ్యులు పర్టిక్యులర్‌గా ఫలాన వారు, ఫలాన చోట పర్మిషన్ లేకుండా ఉన్నాయి అని చెబితే వెంటనే యాక్షన్ తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

శ్రీ ఎం .సత్యనారాయణరెడ్డి(హన్మకొండ): అధ్యక్షా, ఈ 12వ శాసన సభ ప్రారంభమైనప్పటి నుంచి నేను చూస్తున్నాను, నాప్రక్కన తెలుగుదేశం పార్టీ వాళ్ల లొల్లి భరించలేకపోతున్నాను. నా చెవులు పోతున్నాయి. ప్రతిరోజు లొల్లి అయితే వుంది. దయచేసి, నా ఆరోగ్యం పాడు అవుతుంది, నాకు ఇంకొక ప్రక్క సీటు పెట్టండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, హైద్రాబాదు చుట్టుప్రక్కలకు సంబంధించిన చాలా తీవ్రమైనటువంటి విషయం . ప్రయివేటు వ్యాపారస్థులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, పోలీసు అధికారులు, వీరు కుమ్మక్కై పంట పొలాల నుంచి ఇసుక తెస్తున్నటువంటి విషయం వాస్తవం . దీనివల్ల ప్రభుత్వం లక్షలాది రూపాయలు రెవెన్యూ ఆదాయం నష్టపోతున్నాము. వాగుల నుంచి తెస్తున్న నటువంటి ఇసుక దానికి మన ప్రభుత్వం చట్ట పరంగా వసూలు చేస్తున్నాము. పంట పొలాల నుంచి మిషన్సు పెట్టి మట్టిలో నుంచి ఫిల్టర్ చేసి మనం ఇసుక తీసుకోవడం కారణంగా పెద్ద ఎత్తున ప్రభుత్వ ఖజానాకు రెవెన్యూ నష్టపోతున్నాము. అంతేకాదు ఈ రోజు నాసిరకం ఫిల్టర్ ఇసుకను ఉపయోగించడం ద్వారా భవనాలు సర్వీస్ చాలా తక్కువ కాలం వుంటుంది. మంచి ఇసుక అయితే 50 నుంచి 100 సంవత్సరాలు వుంటుంది.

ఉ.9.10

ఈ ఫిల్టర్ ఇసుక వాడటంవల్ల 15, 20 సంవత్సరాల్లో బిల్డింగ్స్ కూలిపోతున్నాయి. ఈనాడు హైదరాబాద్‌లో ప్రైవేట్ బిల్డింగ్స్ మాత్రమే కాకుండా గవర్నమెంట్ బిల్డింగ్స్ కూడా ఫిల్టర్ ఇసుకతో కడుతున్నారు. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బిల్డింగ్స్ అనేకం ఫిల్టర్ ఇసుకను ఉపయోగించి నిర్మించిన కారణంగా అవి కొన్నేళ్లలోనే నాసిరకంగా తయారవుతున్నాయి. కట్టడాల లైఫ్ తగ్గిపోతున్నది. దీనివల్ల స్టీల్ ఉపయోగించి కట్టే బిల్డింగ్స్‌కు తుప్పుపట్టే ప్రమాదం ఉన్నది. వాగు ఇసుక వాడటంవల్ల కొన్ని నష్టాలు ఉన్నాయి. తెలంగాణా జిల్లాలో, ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో వర్షపాతం చాలా తక్కువ. అనంతపురం జిల్లా తరువాత తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లా ఇదే. ఇటువంటిచోట్ల పంట పొలాలున్న ప్రాంతాలనుండి ఇసుకను తరలించినట్లయితే భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉంది. ప్రభుత్వం దీనిని అరికట్టటానికి ఎటువంటి చర్యలు తీసుకోబోతోంది? ఈ విషయాలకు మంత్రిగారు వివరంగా సమాధానాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు): కృష్ణా డెల్టా ప్రాంతంలోగాని, కృష్ణా పరీవాహక ప్రాంతంలోగాని అంతకుముందు 50 అడుగులలో బోర్లలో నీరు పడేది. ఇప్పుడు 500 అడుగులు డ్రిల్లింగ్ చేసినప్పటికీ నీరు పడటంలేదు. ఇసుక తీస్తున్నందువల్ల గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పడిపోతున్నాయి. గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్న ప్రాంతాలలో ఇసుక తీయకుండా మీరేమైనా నిర్ణయం చేస్తారా?

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): అధ్యక్షా, ఇది రంగారెడ్డి జిల్లాకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు. ఈ సమస్య రాష్ట్రం మొత్తం పాకుతోంది. ఇప్పుడు మాట్లాడుతోన్న మెంబర్స్ కన్‌సెర్న్ చూస్తే సమస్య సీరియస్‌నెస్ అర్థమౌతోంది. గతం నుండి ఈ సమస్య కంటిన్యూ అవుతూ వస్తోంది. ప్రభుత్వాలు, ప్రైవేట్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఒకవైపు కన్‌స్ట్రక్షన్‌కు ఎక్కువ ఫండ్స్ కేటాయిస్తున్నారు. బెంగుళూరు మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలు డెవలప్ అవుతున్నందువల్ల అనంతపురం జిల్లానుండి అక్రమ రవాణా పెరిగిపోయింది. ప్రత్యామ్నాయ మార్గాలు చూపించకుండా ఎన్ని రెస్ట్రిక్షన్స్ పెట్టినా దీనిని ఆపలేము. క్రొత్త టెక్నాలజీ ప్రకారం ఇసుకకు బదులుగా దేనినైనా ప్రోత్సహించే అవకాశం ఉన్నదా? సైంటిఫికల్‌గా ప్రూవ్ అయినటువంటి క్రస్ట్ శాండ్‌ను ఆల్టర్‌నేటివ్‌గా చెబుతున్నాము. దానిని ప్రోత్సహించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా? దుర్భిక్ష ప్రాంతాలైన అనంతపురం, మహబూబ్‌నగర్ వంటి జిల్లాలో ఈ అక్రమ రవాణా అరికట్టటానికి చర్యలు తీసుకోవాలి. మంత్రిగారికి కూడా తెలుసు, పెన్నా నది వారి నియోజకవర్గంలోనే ఉన్నది. అక్కడ ఎంత తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయో వారికి కూడా తెలుసు. ఈ అడుగంటిన జలాలను కాపాడటానికి ప్రభుత్వం ఏదైనా స్పష్టమైన ప్రణాళిక చేపడుతోందా?

మిష్టర్ స్పీకర్: క్వశ్చన్ రంగారెడ్డి జిల్లాకు సంబంధించినది.

SRI P. KESAV: Sir, it is the concern of the state. మీ అనుమతితోనే సబ్జక్ట్‌ను వైడెన్ చేయటం జరిగింది.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్(కర్నూల్): అధ్యక్షా, ప్రశ్న రంగారెడ్డి జిల్లాకు సంబంధించినదే. అయితే మాకు ప్రశ్నలు వేసే అవకాశం కల్పించటంలేదు. ఇది చాలా సీరియస్ కన్‌సెర్న్ అవసరమున్న విషయం. తుంగభద్రనుండి ఇసుక తీయటాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రొహిబిట్ చేస్తున్నారు. సిటీకి తుంగభద్రనుండి ఇసుక తీసుకురావటంవల్ల కర్నూలులో త్రాగునీటి సమస్య ఏర్పడుతోంది. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. ఇసుకద్వారా ప్రభుత్వానికి నామమాత్రపు ఆదాయం మాత్రమే వస్తుంది. అయితే దీనివల్ల లక్షలాదిమంది జీవనోపాథి కోల్పోతున్నారు. రాయలసీమలో ఏ నదిలోనుండైనా ఇసుక తీయటాన్ని నిషేధిస్తారా అని స్పష్టంగా అడుగుతున్నాను.

మిష్టర్ స్పీకర్: ప్రశ్న రంగారెడ్డి జిల్లాకు సంబంధించినది. మీరు వేరేవేరే ప్రాంతాలకు సంబంధించిన అంశాలు ప్రస్తావిసున్నారు. మినిష్టర్‌గారివద్ద సమాచారం ఉంటే చెబుతారు లేకపోతే నోట్ చేసుకుని తరువాత పాస్ చేస్తారు.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి(ఇందుర్తి): ఇసుకకు సంబంధించిన సమస్య చాలా ప్రముఖమైనది. 2002 సంవత్సరంలో ట్రీ, శాండ్, వెల్ యాక్ట్ తీసుకువచ్చారు. ఈ యాక్ట్ అమలుకావటంలేదు. చట్టమైతే ఉన్నది. కాని ఆ చట్టం మధ్య దళారీలకు, అధికారంలో ఉన్నవారికి, డబ్బున్నవారికి మాత్రమే ఉపయోగపడుతోంది. ఇసుకను బంగారమనే పరిస్థితి వచ్చింది. హైదరాబాద్‌లో లారీ ఇసుకు రూ.16,00 నుండి రూ.2,000 అమ్ముడుపోతోంది. భూగర్భ జలాలు అడుగంటిపోయి వాగుల్లో కూడా నీరు లేకుండే పరిస్థితి ఏర్పడింది. భూగర్భ జలాలను పైకి తీసుకురావాలి. ఇసుకపై మన ప్రభుత్వానికి పెద్దగా ఆదాయం కూడా రావటంలేదు. మధ్య దళారీలు డబ్బు సంపాదించటానికే ఈ ఇసుక ఉపయోగపడుతోంది. చట్టాన్ని సక్రమంగా అమలుచేయటం

ద్వారా, జిల్లా యంత్రాంగాన్ని నియంత్రించటం ద్వారా, జిల్లా యంత్రాంగాన్ని దీనిపై కేంద్రీకరించటం ద్వారా సరైన ఫలితాలు వచ్చే అవకాశం ఉన్నది. ఎమ్.ఆర్.ఓ.లకు, క్రింది స్థాయి అధికారులకు ప్రత్యేకమైన ఉత్తర్వులు ఇచ్చి దీని అమలుకు పూనుకుంటారా?

డా. కె. నగేష్ (ఆలేర్): అధ్యక్షా, షామీర్‌పేట మండలాన్ని ఆనుకుని మా నల్గొండ జిల్లా ఉన్నది. గొమ్మలరామారం పరీవాహక ప్రాంతంలో ఇప్పటికే ఇసుక తరలింపు పూర్తయినది. దాని తరువాత 90 ఇసుక ఫిల్టర్స్ పెట్టి తరలిస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు కంప్లైంట్ చేసినా యాక్షన్ తీసుకోవటంలేదు. గతంలో హైదరాబాదుకు మా ఆలేరు వాగు ఒక్కదానినుండే ఇసుక వచ్చేది. ఇప్పుడు దాదాపు అన్ని వాగులనుండి ఇసుక తీస్తున్నారు. మామూలు ప్రాంతాల్లో కూడా ఇసుక ఫిల్టర్స్ పెట్టి తీస్తున్నారు. మాది అసలే డ్రౌట్ ఏరియా. నల్గొండ జిల్లా మొత్తంలో మా ప్రాంతంలో వర్షపాతం తక్కువ. 1985 నుండే మాది డ్రౌట్ ఏరియా. కనుక దీనిపై తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

గౌరవసభ్యులు: విశాఖపట్టణంలో రయవాడ, శారదా ఉన్నాయి. ఇసుక ఆక్షన్ లేకపోవటంవలన పెద్దపెద్ద వ్యాపారులే కాకుండా రైతులు కూడా ఇళ్లు కట్టుకోవాలంటే ఇసుక తేవటం చాలా ఇబ్బందిగా ఉన్నది. అక్కడికి ఎవరైనా కాంట్రాక్టర్‌లుగాని, లారీలుగాని పోతే అక్కడి ఎమ్.ఆర్.ఓ.లు, లోకల్‌గా ఉండేవారు కేసులు పెడుతున్నారు. ఆ ఏరియాలోని ఇసుకదిన్నెలను ఆక్షన్ వేస్తారా, లేదా? రైతులు ఇళ్లు కట్టుకోవాలంటే ఇసుక ఎట్లా తెచ్చుకోవాలో చెప్పాలి.

శ్రీ పి. సుభాష్‌చంద్రబోస్(రామచంద్రాపురం): స్పీకర్ సర్, తూర్పు గోదావరి జిల్లాలో చాలామంది రాజకీయ నాయకులకు ఇది ఒక పెద్ద వ్యాపారసంస్థగా తయారైనది. మా నియోజకవర్గంలోని కోటిపల్లిలో బోగస్ సొసైటీస్ పేరుతో పాట పాడి ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ ప్రభుత్వానికి సొమ్ము చెల్లించకుండా రాజకీయ నాయకులు కోట్లాది రూపాయలు స్వాహా చేస్తున్నారు. తునివంటి నిషిద్ధ ప్రాంతాలలో కూడా రాజకీయ నాయకులు అక్రమంగా రవాణా చేస్తున్నారు. దానివల్ల ఆయా గ్రామపంచాయితీలు వారికి రావలసిన ఆదాయాన్ని కోల్పోయి ఏవిధమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నారు. ఎక్కడైతే శాండ్ ర్యాంప్ ఆ ప్రాంతపు గ్రామ సర్పంచ్‌ను కూడా అక్కడి డిస్ట్రిక్ట్ లెవెల్ శాండ్ కమిటీలో మెంబర్‌గా చేర్చుకోమని నిబంధనలు ఉన్నప్పటికీ జిల్లా అధికారులు ఎవరూ వారిని మెంబర్స్‌గా చేర్చుకోవట ంలేదు. వాటిని అరికట్టాలంటే తక్షణం బోగస్ సొసైటీస్ పేరుతో సాగుతున్న వ్యాపారంపై ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించాలి. స్థానిక సర్పంచ్‌ను కూడా మెంబర్‌గా పెట్టి పాట పాడినప్పుడు వారి కన్‌ఫర్మేషన్ కూడా తీసుకోవాలని, వారిని సంప్రదించాలని కోరుతున్నాను.

ఉ. 9.20

శ్రీ కె. లింగయ్య(నేరెళ్ల): అధ్యక్షా, మా నేరెళ్ల నియోజక వర్గం పక్కనే ఉన్న సిరిసిల్ల ప్రాంతంలో మానేరు నది ఉంది. అదంతా డ్రౌట్ ఏరియా. కాని అక్కడ మానేరు నుండి యథేచ్ఛగా ఇసుకను ప్రతిరోజు దాదాపు 150 లారీలు దొంగతనంగా రవాణా చేస్తున్నారు. దీని గురించి డి.పి.ఒకు, ఎస్.పికి ఎన్నోసార్లు కంప్లయింట్ చేసినా ఎటువంటి చర్య తీసుకోలేదు. కాబట్టి ఈ ఇసుక అక్రమ రవాణా పై తగిన చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి పడాల అరుణ: అధ్యక్షా, విజయనగరం జిల్లాలోని చంపావతి, వేగావతి నదుల పరీవాహక ప్రాంతాలలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. అసలు ఇసుక అక్రమ రవాణాను అరికట్టే అధికారం అధికారులకు ఉందా? లేకపోతే ఒక కమిటీని వేసి దీనిని అరికట్టడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి. రంగనాయకులు(హిందూపూర్): అధ్యక్షా, దేశంలో రాజస్థాన్ తరువాత మా అనంతపూర్ జిల్లాలోనే లోయస్ట్ వర్షపాతం కురుస్తుంది. మా జిల్లాలోని హిందూపూర్, మడకసిర, గోరంట్ల, కదిరి ప్రాంతాలలో కనీసం త్రాగడానికి నీరు లేని పరిస్థితి ఉంది. పైగా ఇక్కడ ఉన్న నదుల నుంచి ఇసుకను అక్రమంగా త్రవ్వి బెంగుళూరు తదితర కర్నాటక రాష్ట్రంలోని ప్రాంతాలకు తరలించడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయి హిందూపూర్, పెనుకొండ, కదిరి ప్రాంతాలలోని ప్రజలుకనీసం త్రాగు నీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి, మా జిల్లాలోని ఇసుక అక్రమ రావాణాను అరికట్టి భూగర్భజలాలు అడుగంటకుండా వుండడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాప్ రెడి(ఆత్మకూర్): అధ్యక్షా, ఇసుక అక్రమ రవాణా వల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా రోడ్‌బ్రిడ్జెస్ కాని, రైల్వే ట్రాక్స్ అండ్ బ్రిడ్జెస్ లాంటి కన్‌స్ట్రక్షన్స్ వున్న చోట వాటికి కనీసం ఒక కి.మి పరిధిలోపల ఎటువంటి శాండ్ త్రవ్వకాలు జరపకూడదని, అలా జరగడం వల్ల ఆ నిర్మాణాలు కోతకు గురయ్యే ప్రమాదం వుందన్న వుద్దేశంతో వాటిని నిషేధిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. అయినా, దీనిని ఎవరూ పట్టించుకోవడం లేదు. There is a specific G.O. stating that sand should not be removed within one kilometre from the area of construction. కాబట్టి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ షేక్ నాజర్ వలి( విజయవాడ – పడమర): అధ్యక్షా, ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే కాదు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఇసుకను అక్రమంగా త్రవ్వి రవాణా చేస్తున్నారు. ఇలాంటి అక్రమ ఇసుక త్రవ్వకాలను అరికట్టడానికి ముఖ్యంగా ఇసుక క్వారీలను లేబర్ సొసైటీల వారికి లీజ్‌కు ఇవ్వవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ఇసుక త్రవ్వకంలో పొక్లెయిన్లను ఉపయోగించడం వల్ల ఈ లేబర్ సొసైటీల వారికి పని దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఇసుక త్రవ్వడం కోసం పొక్లెయిన్‌లను ఉపయోగించకుండా సంబంధిత లేబర్ సొసైటీలకే ఆ పని అప్పగించాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట్ రెడ్డి: అధ్యక్షా, ఈ ఇసుక త్రవ్వకం, రవాణాకు సంబంధించి చాలా ప్రధానమైన అంశాలు ఉన్నాయి. ఒక రంగారెడ్డి జిల్లాలోనే కాదు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి దీని పై ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రధానంగా వీకర్ సెక్షన్ హౌజింగ్ ప్రోగ్రామ్ క్రింద ప్రభుత్వం ఇళ్లు కట్టిస్తుంది. దాని కోసం ఇసుక వాడకం తప్పనిసరి. కాబట్టి, ఈ ఇసుక త్రవ్వకం, రవాణాకు సంబంధించి ప్రభుత్వం ఒక పాలసీని సిస్టమేటిక్‌గా అమలు చేసే ప్రయత్నం చేస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ యం. శిఖామణి(కోడుమూరు): అధ్యక్షా, మా కర్నూల్ జిల్లాలోని తుంగభద్ర నది నుండి ముఖ్యంగా నా నియోజక వర్గంలో ప్రతిరోజు రెండు మూడు వందల లారీల ఇసుకను హైదరాబాదుకు తరలిస్తున్నారు. గత ప్రభుత్వంలో తెలుగు దేశం నాయకులు అధికారులతో కుమ్మక్కై విచ్చలవిడిగా హద్దు పద్దు లేకుండా దాదాపు పది కోట్ల రూపాయల విలువైన ఇసుకను అక్రమంగా తరలించడం జరిగింది. దాని మీద తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. మోహన్ రావు(పాతపట్నం): అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరు, పాతపట్నం నియోజక వర్గాలలో వంశధార నది మీద దాదాపు పది కోట్ల రూపాయలతో ఒక బ్రిడ్జి నిర్మాణం చేయడం జరిగింది. ఆ బ్రిడ్జిని ఆనుకొని ఉన్న ప్రదేశంలో ఉన్న ఇసుకను వేలం పాట ద్వారా తరలించడం వల్ల ఆ బ్రిడ్జికి ప్రమాదం కలిగే అవకాశం ఉంది. కాబట్టి అక్కడ ఇసుక వేలం నిలిపి వేసి బ్రిడ్జి రక్షణకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. హనుమంత రావు(మంగళగిరి) : అధ్యక్షా, మా నియోజక వర్గంలో కృష్ణా నది నుండి ఇసుకను తరలించడానికి కాంట్రాక్టర్లు సిండికేట్‌గా ఏర్పడి అక్రమంగా తరలిస్తున్నారు. దీనివల్ల భూగర్భజలాలు అడుగంటి పోయి త్రాగునీటి

కొరత ఏర్పడింది. గతంలో 20 అడుగుల లోపలకి వెళితే దొరికే నీరు దాదాపు 150 అడుగుల లోతుకు వెళ్లినా దొరకని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ ఫస్ట్ రీచ్ పూర్తి చేసి ప్రభుత్వానికి ఎంతో ధనాన్ని నష్టం కలిగించారు. దీని గురించి అధికారులకు ఫిర్యాదు చేయడం వల్ల ఆపివేశారు. అయినా, ఇప్పటికే ప్రభుత్వానికి జరగవలసిన నష్టం జరిగిపోయింది. అందువల్ల ఇప్పటికైనా ఈ ఇసుక రవాణాను అరికట్టి ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. రంగారెడ్డి: అధ్యక్షా, ఈ ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వం నాయకులు ఒక మాఫియాగా తయారై రాష్ట్రంలోని నదులలో ఎక్కడికక్కడ ఇసుకను అక్రమంగా తరలించడం ద్వారా కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. దీని పై ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MR. SPEAKER: What is your Point of Order ? Please quote what is relevant.

శ్రీ పి. కేశవ్: Sri, I am quoting Kaul and Shakdhar, Page No.414, which says that " Nobody can castigate any allegation on a political party" Therefore, Sir, I am protesting against the saying of the Hon'ble Member, as a Member of a political party and also a whip. ఇది చాలా అన్యాయం సార్. మీరు ఎంతో చక్కగా, హుందాగా సభను నడుపుతుంటే అధికార పక్షం వారు అనవసరంగా గత ప్రభుత్వం అని, లేకపోతే పేరు పెట్టి తెలుగుదేశం ప్రభుత్వం అని ప్రతిదానికి అనవసరంగా విమర్శించడం మంచి పద్ధతి కాదు.

MR. SPEAKER: Your point is well taken. Charges or counter charges will only be allowed as per the rules. I mean to say that they would be allowed only as per the rules position. If any allegation or counter allegation made was found to be not within the rules, such of them will be expunged.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తుంది. ఇది కేవలం నా ఒక్క డిపార్ట్‌మెంటుకే సంబంధించిన విషయం కాకుండా మైనింగ్ డిపార్ట్‌మెంటుకు కూడా సంబంధించి విషయం. అయినప్పటికీ, in the interest of the House దీనికి నేనే జవాబు చెబుతాను. హైకోర్టు ఉత్తర్వు మేరకు కృష్ణా, గోదావరి, పెన్నా నదులలోఇసుక త్రవ్వకానికి మైనింగ్ డిపార్ట్‌మెంట్ వారు లీజ్‌కు ఇచ్చే అధికారం ఉంది. మిగతా చోట్ల పంచాయితి రాజ్ డిపార్ట్‌మెంట్ ఆ బాధ్యతను చేపడుతుంది. అయితే, ఈ ఇసుక త్రవ్వకం విషయంలో పంచాయితి రాజ్ డిపార్ట్‌మెంట్ చాలా స్పష్టంగా క్లియర్‌గా ఉంది. ఎక్కడైతే ఇసుక త్రవ్వకం, రవాణా చేపట్టాలన్నా జిల్లా స్థాయిలో ఒక హై లెవల్ కమిటీ ఉంటుంది. ఆ కమిటీలో జెడ్.పి. ఛైర్మన్ అధ్యక్షులుగా, జాయింట్ కలెక్టర్ మెంబరుగా సంబంధిత మండల ప్రెసిడెంటు, సర్పంచ్, అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ మైన్స్, సి.ఇ.ఒ జిల్లా పరిషత్, డి.పి.ఒల ఆధ్వర్యంలోని ఈ కమిటీ అన్ని విషయాలు పరిశీలించి అనుమతి ఇస్తేనే ఇసుక త్రవ్వకం జరపాలి. లేకపోతే జరిపే అవకాశం లేదు. అయితే, దురదృష్టవశాత్తు కొంతమంది అధికారులు కుమ్మక్కై అక్కడక్కడా ఇలాంటివి జరుగుతున్నాయి. కొన్ని చోట్ల మాత్రం అధికారులు చాలా పకడ్బందీగా అమలు చేస్తున్నారు.కచ్చితంగా వ్యవహరిస్తున్నారు. వాల్టా క్రింద క్రిమినల్ కేసులు కూడా పెడుతున్నారు. ఇక రంగారెడ్డి జిల్లా షామీర్‌పేటకు సంబంధించి 33,80,000 రూపాయలు పెనాల్టి క్రింద ఇప్పటికే వసూలు చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.9.30

అలాగే ఈ కృత్రిమ స్యాండ్‌కు సంబంధించి కూడా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది ఇప్పటికే ఈ సిటీలో ఒకటి, రెండు చోట్ల రాతి నుంచి కృత్రిమ ఇసుకను తీసే పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్స హిస్తోంది. ఇలాంటి పరిశ్రమలు పెట్టే వారికి ఏదైనా రాయితీలు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఇసుకను తరలించకుండా చూడడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది. సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తోంది. ఇసుక తరలింపును నివారించడానికి ' వాల్టా ' చట్టం కూడా వుంది, దాని క్రింద కేసులు పెట్టమని అధికారులకు చెబుతాం .

శ్రీ దేవినేని రాజశేఖర్ః అధ్యక్షా, ఈ విషయానికి సంబంధించి ఒక పాలసీ డెసిషన్ తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నింటినీ ప్రభుత్వం మరొక సారి పునరాలోచిస్తుంది. ఈవిషయంలో ఏవిధంగా చేయాలో చెబితే దాని ప్రకారం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. మీ అందరితో ప్రభుత్వం ఏకీభవిస్తోందని మనవి చేస్తున్నాను.

## స్థానిక సంస్థలకు అధికారాల, నిధుల బదలాయింపు

**ప్రశ్న నెం .15( 219)**

సర్వశ్రీ తమ్మినేని వీరభద్రం(ఖమ్మం), పాటూరి రామయ్య(నిడుమోలు), ఎం .ఏ. గఫూర్, జూలకంటి రంగా రెడ్డి(మిర్యాలగుడ), నోముల నరసింహయ్య, కట్టా వెంకటనర్సయ్య(మధిర), సున్నం రాజయ్య, కొలక లక్ష్మణమూర్తి(నాగూర్), మస్కు నరసింహ – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ. 73వ, 74 వ రాజ్యాంగ సవరణల క్రింద ఉద్దేశించిన విధంగా, స్థానిక సంస్థలకు తగినంతగా అధికారాలను, నిధులను బదలాయించలేదన్న విషయం వాస్తవమేనా?

బి. అయితే, రాజ్యాంగ నిబంధనలను యధాతథంగా అమలుపరచడానికి తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

సి. నోడల్ వ్యవస్థను రద్దుపరచి, స్థానిక సంస్థల నియంత్రణ క్రింద ఇతర సమాంతర వ్యవస్థలను తీసుకరావాలనే ప్రతిపాదన ఏదైనా వుందా?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి( శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి)ః**

ఎ & బి. 29 అంశాలకు గాను 24 అంశాలకు సంబంధించి జీ.ఓ. లను జారీ చేయడం జరిగింది. మిగిలిన ఐదు అంశాలపై ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా సంబంధిత శాఖలను కోరడం జరుగుతున్నది. పంచాయతీరాజ్ సంస్థలను మరింత పటిష్టపరచేందుకు వాటికి అధికారాలను అప్పగించే విషయంపై చర్చించేందుకు ఒక మంత్రిమండలి ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించడమైంది.

సి. అవునండీ. నోడల్ అధికారుల వ్యవస్థను రద్దు చేసి, వివిధ శాఖల అధికారులను సముచిత స్థాయిలలో స్థానిక సంస్థల నియంత్రణ క్రిందకు తీసుకరావాలనే ప్రతిపాదన వుంది.

MR. SPEAKER: Question was answered during transition. Before 9.30 a.m. , I will try to accommodate some Members.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, ఈ సమస్య చాలా ప్రాధాన్యం కలది. గత ఐదారు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులందరూ కూడా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిన సందర్భం మన ముందుంది. గత ప్రభుత్వం స్థానిక సంస్థల అధికారాలను నామమాత్రం చేసి, నిర్వీర్యం చేసి అధికారాన్ని కేంద్రీకృతం చేసినటువంటి సందర్భాన్ని మనం చూశాం . ప్రస్తుత ప్రభుత్వం స్థానికి సంస్థలకు అధికారాలను బదిలీ చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. 24 అధికారాలను బదిలీ చేయడం జరిగిందని మంత్రిగారు ఇంతకు ముందు చెప్పారు. అధికారాలు బదలాయించడమంటే కాగితాల మీదే బదలాయించడం కాదు, నిర్ధిష్టంగా నిధులపై అధికారాలను స్థానిక సంస్థలకు బదలాయించినపుడే దానికి సక్రమమైన అర్ధం స్ఫురిస్తుంది. మీద్వారా మంత్రి గారిని ప్రశ్నించేదేమంటే, గ్రామ స్థాయిలో పంచాయితీ వ్యవస్థ వుంది . మండల స్థాయిలో మండల పరిషత్ వుంది, అలాగే జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వుంది. అయితే జిల్లా పరిషత్ అధ్యక్షులకు అధికారాలు లేవు, అక్కడ సిఇఒ ఉన్నారు. అదే విధంగా మండలంలో ఎంపిడిఓ వున్నారు. అంటే బ్యూరోక్రసీ క్రింద ప్రజాప్రతినిధులు పని చేయాలా? లేక ప్రజాప్రతినిధులకు బ్యూరోక్రసీ సహాయపడాలా? అనే ముఖ్యమైన మౌలిక సమస్య ఇందులో ఇమిడి వుంది. ఈ విషయంపై ప్రభుత్వం ఏమి ఆలోచిస్తోంది? గత ఆచరణకు భిన్నంగా ప్రజాప్రతినిధులకు నిజమైన అధికారాలు ఇచ్చి వారికి అధికార వర్గం సహాయపడే పద్ధతిని అమలు చేస్తారా? లేక అధికార వర్గాన్ని అందలమెక్కిస్తారా? అన్నది ఇక్కడ ముఖ్యమైన ప్రశ్న . నోడల్ వ్యవస్థ గురించి నిర్ధిష్టంగా ప్రశ్నిస్తున్నాను, గ్రామ స్థాయిలో ఇది వరకున్నటువంటి సమాంతర వ్యవస్థలన్నింటినీ రద్దు చేస్తారా లేదా? స్టేట్ ఫైనాన్స్ కమిషన్ గతంలో రిపోర్టులు ఇవ్వడం జరిగింది, ఆ రిపోర్టుల్లో చేసిన సిఫారసులను అమలు చేస్తారా లేదా? తెలియజేయాలని మంత్రిగారిని ఈ సభా ముఖంగా అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇందులో కార్మికులు, ఉద్యోగుల సమస్యలు కూడా ఇమిడి వున్నాయి. పంచాయతీ రాజ్ వ్యవస్థలో కార్మికులకు, ఉద్యోగులకు అనేక నెలలుగా జీతాలు లేవు. ఎన్ఎంఆర్ లను, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని అనేక సందర్భాలలో హామీలిచ్చారు. తమ ఆశలకు, ఆశయాలకు గత ప్రభుత్వం భిన్నంగా, వ్యతిరేకంగా వ్యవహరించిందని చెప్పి ఉద్యోగులు, కాంట్రాక్ట్ వర్కర్స్ ఇటీవల జరిగిన ఎన్నికలలో వారికి తగిన గుణపాఠం చెప్పి మిమ్ములను అధికారంలోకి తీసుకొచ్చారు. మీరైనా వారి ఆశలను నెరవేరుస్తారని ఎదురు చూస్తున్నారు, వారి ఆశలను నెరవేరుస్తారా? వారందరి సర్వీసులను రెగ్యులరైజ్ చేసి పర్మనెంట్ చేయడానికి, ఎంతో కాలంగా పెండింగులో వున్న జీతాలను ఇచ్చి వారిని ఆదుకునేందుకు ఈ ప్రభుత్వంలో నైనా పూనుకుంటారా లేదా? మున్సిపల్ వర్కర్స్‌కు సంబంధించి మెడికల్ ఇనివాలిడేషన్ క్రింద అనేక నియామకాలు జరుగవలసివుంది. వారసత్వ హక్కు గతంలో అధికారంలో వున్న కాంగ్రెస్ హయాంలో వుంది, కాని దాన్ని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసేశారు. మళ్లీ ఈ హక్కును ఇప్పుడు పునరుద్దరించడానికి మీరు పూనుకుంటారా లేదా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ఖచ్చితంగా ఒక నిర్థిష్టమైన అభిప్రాయం వుంది. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు పూర్తి అధికారాలు ఇవ్వాలి, వారికి అధికారులు తోడ్పాటుగా వుండవలసిందే తప్ప అధికారాలు చెలాయించే పద్ధతి లేదు. స్థానిక సంస్థలకు నిధులు ఇచ్చే విషయంపై ఫైనాన్స్ కమిషన్ చేసిన సిఫారసులను అమలు చేస్తారా లేదా అని అడిగారు . దురదృష్టవశాత్తు గతంలో వున్న ప్రభుత్వం ఆ పని చేయలేకపోయింది. కాని ఈ విషయంపై స్పష్టంగా ముఖ్యమంత్రి గారు పదేపదే చెబుతున్నారు, ఫైనాన్స్ కమిషన్ చెప్పిన విధంగా స్థానిక సంస్థలకు నిధులు ఖచ్చితంగా బదిలీ చేయడం జరుగుతుంది. ఇప్పటికే స్థానిక సంస్థలకు 24 అధికారాలను బదిలి చేయడం జరిగింది, అయితే ఇది కొన్ని చోట్ల అమలు కాని విషయం వాస్తవమే, అన్ని చోట్ల అమలు చేయడం జరుగుతుందని, మిగతా అయిదు అధికారాలను కూడా బదిలీ చేయడానికి జీ.ఓ. లు త్వరలో జారీ చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దీనికోసం ఒక కేబినెట్ సబ్‌కమిటి వేసి ముఖ్యమంత్రిగారు కూలంకషంగా చర్చించడం జరుగుతోంది. ఈ 29 అధికారాలు ఇచ్చినప్పటికీ ఈరోజు వున్న యంత్రాంగం సరిపోదు. బలమైన యంత్రాంగాన్ని కూడా ఇవ్వాలి . ఉదాహరణకు ఈరోజున్న సిఇఓ లు క్రింది స్థాయి నుంచి వచ్చిన వాళ్లే . జిల్లాపరిషత్‌కు జవాబు

దారీగా వుంటూ అక్కడి  వాళ్లను  వ్యవహారాలను అజమాయిషీ చేయాల్సి వుంటుంది కాబట్టి సరైన అధికారిని, నిర్ధిష్టమైన,  సరైన పాలన అక్కడ ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది.    ఈ విషయాలన్నింటినీ కూలంకషంగా చర్చించి మిగతా అధికారాలను బదలాయించడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ :  నార్మల్‌గా సింగిల్ సప్లిమెంటరీ వుంటుంది , ఇది ట్రాన్సిషన్ టైములో వుంది కాబట్టి  , the benefit of doubt  is given to the Members.

శ్రీ నోముల నరసింహయ్య :   అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా స్పష్టంగా వుంది.    మంత్రిగారు మాత్రం అటువైపు వున్న వాళ్ల గురించి చెబుతున్నారు, అది వాస్తవం .  వాళ్లు ముంచింది కూడా వాస్తవం .   కాని ఇప్పుడు అధికారంలో వున్న వాళ్లు చేయవల సింది ఒకటి వుంది.   29 అంశాలకు సంబంధించి  ఎన్నికలకు ముందు మొత్తం కాగితాల మీద వ్రాసి బదలాయించామన్నారు. మంత్రిగారూ, ఒకసారి మీ నియోజకవర్గంలో చూడండి. అగ్రికల్చర్ వ్యవస్థకు సంబంధించి  ఎవరున్నారు, ఎవరితో రెవ్యూ  చేయబ డుతోందో చూడండి.   ఈరోజు వరకు అది మండలాలకు రాలేదు.   అక్కడ వున్నటువంటి ఆర్‌డబ్ల్యుఎస్ చూడండి, అక్కడ డిపి ఎఫ్ అనో, మరొకటో  మరొకటో పెట్టి  మొత్తం స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా వాటిని ఉత్సవ విగ్రహాలుగా చేశారు, అవి పూజకు పనికిరాని విగ్రహాలుగా  ఉన్నాయి.    మీరెన్ని రోజుల్లో చేయగలుగుతారు?  వాళ్లేమో 29 అంశాలను నామినల్‌గా అక్కడ పెట్టేశారు, మీరు ఈ 29 అంశాలను  కేటగారికల్‌గా ఎప్పటిలోగా బదలాయింపు చేస్తారు?   రెండు నెలలా, మూడు నెలలా, లేక ఐదు సంవత్సరాల తర్వాత చేస్తారా?  చెప్పండి.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః  అధ్యక్షా, స్థానిక సంస్థలకు అధికారాలు బదిలీ చేయాలనే విషయంలో ప్రభుత్వానికి రెండవ అభి ప్రాయం లేదు.   అయితే మోడాలిటీస్ ఏవిధంగా చేయాలన్న ఆలోచనలో వుంది.   మిమ్ముల్నందరినీ సంప్రదించి  అతి  తొంద రలో  ఈ అధికారాలు బదలాయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్యః    అధ్యక్షా,  I am extremely sorry for the answer given by the Hon'ble Minister.  ఎందుకుంటే, modalities are there. ఈరోజు పశ్చిమ బెంగాల్‌లో   నడుస్తున్నాయి.  మీకు కావాలంటే అన్ని వివరా లతో  రిపోర్టు ఇస్తాను.   ఇక్కడ కూర్చున్న పెద్దలు గతంలో చెప్పిందేమంటే 29 అంశాలకు సంబంధించి  కేటగారికల్‌గా  వ్యవసా యంతో సహా స్థానిక అవసరాలకు పనికి వచ్చే ప్రతి డిపార్టుమెంటుకు ఇస్తామన్నారు.  మీరైనా ఇప్పుడు ఇస్తారా లేదా?  మీరింకా గాలిలో తేలాడితే మనల్ని ప్రజలు క్షమించరు.   ఎప్పటిలోగా ఇస్తారో చెప్పండి.   ఇంకా మోడాలిటీస్ ఏమిట?   ఎప్పటిలోగా చేయగ లుగుతారో  స్పెసిఫిక్‌గా చెప్పండి.

ఉ.9.40

సెక్రటేరియట్ స్థాయిలో పంచాయితీరాజ్ ఉద్యోగుల బదిలీలు అవుతున్నాయి.   అవి  ఉత్సవ విగ్రహాలు కావా?  మేము నడుపుకుంటామంటే నడుపుకోండి.  పంచాయితీరాజ్ టీచర్ సెక్రటేరియట్ నుండి ట్రాన్స్‌ఫర్ చేయించుకొన్న తరువాత వారికి పరువు వుందా?   ఎన్ని రోజులలో చేస్తారో చెప్పండి.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః సబ్‌కమిటీ ఇటువంటివి చేస్తుంది.  అసెంబ్లీ సమావేశాలు అయిపోయిన ఒకటి లేక రెండు మాసాలలో   మంత్రులు, జిల్లాపరిషత్ అధ్యక్షులతో, మండలాధ్యక్షులతో , మీ వంటి వారితో మాట్లాడి సరైన నిర్ణయం కొంత సమయంలో తీసుకుంటాము. It is a question of some time.

MR. SPEAKER: Now, Q.No.163.

(Interruptions)

9.30 only single supplementary. మీకు తెలుసు. నర్సింహయ్యగారు మీకు తెలుసు. కిషన్ రెడ్డిగారు మీ కూర్చోవాలి. I have given opportunity to you. No submission.రంగారెడ్డిగారు మీ పేరు ఉంది. కిషన్ రెడ్డిగారు మీరు కూర్చోవాలి. ఉ.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ ఉన్నాయి. బడ్జెట్‌లో డిమాండ్సు లో వస్తుంది. You can express your opinion then.

శ్రీ జె. రంగారెడ్డిః గ్రామ పంచాయితీలలో, మున్సిపాలిటీలలో క్యాజువల్ వర్కర్స్ సంవత్సరాల తరబడి పని చేస్తున్నారు. వారిని కాంట్రాక్ట్‌బేస్‌లో తీసుకొని పెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. వారిని రెగ్యులరైజ్ చేస్తారా, లేదా? అనేక సందర్భాలలో ప్రభుత్వం దృష్టికి తెచ్చి, ఉద్యమాలు చేయడం జరిగింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కనీసం మీరైనా వారిని రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నం చేయండి. గ్రామ పంచాయితీలలో, మున్సిపాలిటీలలో అనేక తీర్మానాలు చేస్తున్నారు. వారి అవసరాలనుబట్టి తీర్మానాలను ప్రక్కకు పెట్టి, ప్రభుత్వం నేరుగా జి.ఒ.లను జారీ చేసి, వాటిని అమలు చేస్తున్నారు. స్థానిక సంస్థలలో చేసిన వాటికి విలువ లేకుండా చేస్తున్నారు. స్థానిక సంస్థలకు ఇంపార్టెన్స్ ఇవ్వండి. తీర్మానాలను గౌరవించి అమలు అయ్యేలా చూడండి.

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః తీర్మానాలను గౌరవించడం జరుగుతుంది. తగు నిర్ణయాలు తీసుకొని అధికారాలు ఇవ్వడం జరిగింది. మీరు చెప్పిన వాటిని దృష్టిలో పెట్టుకొని చేస్తాము.

(అంతరాయం)

MR. SPEAKER: Minister for Revenue.

(Interruptions)

ఇంకా మాట్లాడాలంటే ఎలా? ఓన్లీ సింగిల్ సప్లిమెంటరీ.

## జిల్లా కలెక్టర్ల పనిభారం

పశ్న నెం .16(163)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

ఎ. జిల్లా కలెక్టర్లకు పని భారం విపరీతంగా పెరిగిన మాట వాస్తవమేనా?

బి. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

**రెవిన్యూ శాఖామాత్యులు (శ్రీ ధర్మాన ప్రసాద రావు)ః**

ఎ. అవునండి.

బి.	పెరిగిన పని భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం తీసుకో తగిన చర్యల కోసం జిల్లా కలెక్టర్లందరి నుండి రిమార్కులను కోరడమైంది. రిమార్కులు అందిన తరువాత చర్యను ఖరారు చేయడమవుతుంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా నమస్కారం . జిల్లాలలో కలెక్టర్లకు అధికారం అంతా సెంట్రలైజ్ అవుతుంది. ఒక్కొక్క కలెక్టర్‌కు 14, 15 శాఖలు వారి ఆధీనంలో ఉంటున్నాయి. నిద్రలేచి వాటిని సర్వే చేయడం సరిపోతుంది. సంక్షేమ శాఖలు వాటిని ప్రత్యేకంగా పర్యవేక్షించే అధికారులు ఉన్నారు. అయినా వీరి ఇన్‌ఛార్జిలుగా ఉంటున్నారు. వీడియో కాన్ఫరెన్సులు, జన్మభూమి కార్యక్రమాలు, ఫైల్స్ క్లియరెన్స్ వీక్ జరపాలి. కలెక్టరుగారు ఇంటిలో క్లియర్ చేయకుండా ఆఫీసులో క్లీన్ చేశారు. ఒక్కొక్క కలెక్టర్ దగ్గర దాదాపు 30 వేల నుండి 40 వేల వరకు ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. గ్రివెన్స్ సెల్‌లో ప్రజల దగ్గర నుండి వచ్చిన అప్పీల్స్‌ను క్లియర్ చేసే విధానం కరువైపోయింది. సేవ్ ది క్రాప్. త్రాగేందుకు నీళ్లు లేకపోతే చూడవలసింది కలెక్టర్‌గారే. ఓవరాల్ వెలుగు చూడవలసింది ఆయనే. డిఆర్‌డిఏ చూడాలి. హౌసింగ్ అలాట్‌మెంట్ చూడాలి. ఇంకా దీనికి డి.ఎమ్. ఎందుకు? ఇరిగేషన్, రూరల్, వాటర్ సప్లై, పనికి ఆహార పథకానికి సంబందించి అలాట్‌మెంట్ కూడా వీరే ఇస్తారు. వాటికి అబ్జక్షన్స్ ఉంటే మరల వారికి పిటిషన్ ఇవ్వాలి. సోషల్ వెల్ఫేర్, హాస్టల్స్ మానిటర్ చేయాలి. అధికారాలు వికేంద్రీకరించి ఇంకా సులభతరం చేయాలనే ఆలోచనలో ఉంటే క్రింది స్థాయిలో వికేంద్రీకరణ జరుగుతుంది. కాని కలెక్టర్ దగ్గర మాత్రం కేంద్రీకృతం అవుతుంది. ఆయన తీసుకువెళ్లి ఏ మంత్రి చేసిలోనో, లోకల్ నాయకుల చేతిలో పెడుతున్నారు. ఇన్ని చేసుకోవడానికి కలెక్టర్‌కు ఐఎఎస్ డిగ్రీ ఉంటే, దైవాంశ సంభూతుడా? లేదే. వారికి కూడా మనలాగే రెండు కాళ్లు, రెండు చేతులు ఉంటాయి. వారికి పనిభారాన్ని తగ్గించండి. కన్‌ఫర్డ్ ఐఎఎస్ ఆఫీసర్స్ ఉన్నారు. వారికి ఈ ప్రభుత్వంలో అయినా ఇండిపెండెంట్ ఛార్జెస్ ఇవ్వండి. సూపర్‌వైజ్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ పద్ధతి అవలంబిస్తారా, లేదా? కలెక్టర్లు అభివృద్ధి కార్యక్రమాలను సూపర్‌వైజ్ చేసుకుంటే చాలా బాగుంటుంది. లేదంటే ఇబ్బందులపాలౌతాము. నూతన ప్రభుత్వమైనా దీని గురించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. అటువంటి కార్యక్రమం చేస్తున్నారా? కలెక్టర్స్ కాన్ఫరెన్సుకు పిలిచి ఏమేమి తగ్గించాలని అడిగితే, వారు ఏమి తగ్గించవలసిన అవసరం లేదని కలెక్టర్సు అంటారు. కాబట్టి ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉందా, లేదా? అని మంత్రిగారిని కోరుతున్నాను.

(Interruptions)

మిస్టర్ స్పీకర్ః ఒక సభ్యునికే అవకాశం వస్తుంది. After 9.30 only single supplementary. I am sorry. Members have to co-operate.

శ్రీ డి.ప్రసాదరావుః కలెక్టర్స్‌కు పనిభారం ఎక్కువగా ఉందనే మాట ను ప్రభుత్వం గమనించిందని జవాబు చెప్పడం జరిగింది. ఈ సెషన్‌లోనే జిల్లా స్థాయిలో ప్రణాళికా బోర్డులను తీసుకు వచ్చి బిల్ కూడా రావచ్చని అనుకుంటున్నాము. దానిలో అధికారాలు ప్లానింగ్‌బోర్డ్‌కు వెళ్లే అవకాశం ఉంది.కలెక్టర్లకు ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఒక్కొక్క లెవెల్‌లో ఒక్కో డెసెషన్ తీసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు, సభా నాయకులు చేస్తారు. దీని గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేస్తుంది. అన్నిటిని పరిశీలన చేయడం జరుగుతుంది. సరైన పద్ధతిలో నిర్ణయం చేయడం జరుగుతుంది. డీసెంట్రలైజ్ చేస్తారు.

## రైతులపై నమోదు చేసిన కేసులు

ప్రశ్న నెం .17 (7)

సర్వశ్రీ కొమిరెడ్డి రాములు – గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దుచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

ఎ.	వ్యవసాయ వినియోగం కోసం విద్యుత్తును తక్కువగా సరఫరా చేస్తున్నందుకు నిరసనగా గాంధీగారి విధానంలో ధర్నా నిర్వహిస్తున్న ఆరపేట్, చింతలపేట్, చేవెళ్ల బడ్డి గ్రామాలకు చెందిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం వాస్తవమేనా?

బి.	మానవతా దృష్ట్యా అట్టి కేసులను ఉపసంహించుకునే ప్రతిపాదన ఏదైనా ఉందా? అయితే ఎప్పుడు?

**హోం శాఖా మాత్యులు (శ్రీ కె.జానారెడ్డి):**

ఎ.	అవునండి.

బి.	అవునండి. వారు ఏ విధమైన హింసాత్మక చర్యకు పాల్పడనందున ఆ కేసును తప్పుడు కేసుగా నిర్దేశించడమైంది.

ఉ.9.50

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, ఇది నా క్వొశ్చన్.

మిస్టర్ స్పీకర్ : ఇది మీ క్వొశ్చన్. వారేమో మా క్వొశ్చన్ అంటున్నారు. ఈ క్వొశ్చన్ సింగిల్ సప్లిమెంటరీ కాబట్టి మిగతా సభ్యులకు అవకాశం రాదు. మీరు అడగండి. మిగతా సభ్యుల అభిప్రాయాలను కూడా దృష్టిలో వుంచుకొని you can pose the question.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ఇది మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రిగారు, హోం మినిష్టరు గారు జిల్లా పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చి కరెంటు ప్రాపర్‌గా సప్లయ్ కావాలని ఆరపేట్, చింతల పేట్, చేవళ్ల మడ్డి గ్రామ ప్రజలు ధర్నా చేసినప్పుడు వారి మీద కేసులు ఎత్తివేసినందుకు మీకు ధన్యవాదాలు చెబుతున్నాను. గతంలో బషీర్‌బాగ్‌లో కరెంటు ఉద్యమం జరిగినప్పుడు పెట్టిన కేసులను కూడా ఎత్తివేయాలని మీకు మనవి చేస్తున్నాను. ఎక్కడయితే గాంధీయన్ లైన్స్‌లో ఉద్యమాలు చేస్తే వారి మీద కేసులు పెట్టడం మంచిది కాదు. ఇప్పుడు మా నియోజకవర్గములోని మెట్‌పల్లిలో బాదంకుర్తి బ్రిడ్జి వుంది. ఆ బ్రిడ్జి మీద ఉద్యమాలు జరుగుతున్నాయి. టెండర్లు పిలిచిన తరువాత మంత్రి గారితో, ముఖ్యమంత్రిగారితో నేను రిక్వెస్ట్ చేశాను. ఆ పని జరిగేది, లేదు అన్నప్పుడు అక్కడ వున్న ప్రజలు గాంధీయన్ లైన్స్‌లో ఉద్యమాలు చేపట్టినప్పుడు, ప్రజలు శాంతియుతంగా ప్రొటెక్ట్ చేస్తున్నప్పుడు తప్పనిసరిగా పోలీసులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలి.

మెట్‌పల్లి నియోజకవర్గము నుండి కుర్రా– మెట్‌పల్లి నియోజకవర్గం మధ్య తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్ వుంది. ఒక కాలేజిని గత ప్రభుత్వం అది నక్సలైట్ ఏరియా అని చెప్పి మెట్‌పల్లిలో వున్న కాలేజీని హైదరాబాద్‌కు తరలించింది. గత ప్రభుత్వం వాళ్లను డబ్బులు సంపాదించుకొనమని చెప్పినందువలన విద్యార్థులు ఉద్యమాలు లేపుతున్నారు. అటువంటి వారి మీద కూడా కేసులు పెట్టవద్దని మనవి చేస్తున్నాను. ఏదైనా ప్రాజెక్టు కోసమో, ప్రజాహిత కార్యక్రమం కోసమో ఉద్యమకారులు ఉద్యమాలు చేపట్టినప్పుడు వారిమీద అణచివేత చర్యలు చేపట్టవద్దని మీ ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. దయచేసి ఎక్కడ ఉద్యమం వచ్చినా గాంధేయన్ లైన్స్‌లో ప్రొటెస్ట్ చేసే హక్కు ప్రజలకు వుంది. కమ్యూనిష్టు పార్టీలు కొన్ని వందల సంవత్సరముల నుండి ప్రొటెస్ట్ చేశారు. వీరి మీద కేసులు పెట్టడం గాని, హింసాయుత విధానాన్ని విడనాడి అన్ని కేసులను మాఫీ చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారు బాగా వివరంగా అడుగుతున్నారు. వారి ప్రశ్నను మీరు పోస్ట్‌పోన్ చేయమనడం బాగుండదు. Please let the Minister reply.

శ్రీ కొమిరెడ్డి రాములు ః ఈ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ఉత్తర్వును జారీచేయాలని కోరుతున్నాను. అదే విధంగా కేసులను విత్‌డ్రా చేసినందుకు హోం మంత్రి శ్రీ జానారెడ్డి గారికి, ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలుపుతూ, అభినందనలు తెలుపుతూ ఇక ముందు మెట్‌పల్లిలోని బాదంకుర్తి బ్రిడ్జ్‌గాని, తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్‌గాని మొదలగు వాటి మీద అక్కడి ప్రజలు ఉద్యమాలు చేశారు. మీద్వారా ప్రభుత్వానికి నేను అప్పీలు చేసేదేమిటంటే ఉద్యమాలు రాకముందే పనులు చేయాలని చెప్పి మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః వారు అందరినీ అడుగుతున్నారు. గాంధీగారి విధానంలో రాష్ట్రంలో ఎక్కడైనా ఇటువంటి సంఘటనలు జరిగితే ఏమి చేస్తారని అడుగుతున్నారు. He covers the entire State.

శ్రీ కొమిరెడ్డి రాములు ః తిరుమల ఇంజనీరింగ్ కాలేజ్‌ను హైదరాబాదు నుండి మెట్‌పల్లి వాగుకు పోవాలని, రాళ్లవాగు బ్రిడ్జి ప్రారంభించాలని శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు గారు అడుగుతూ, దానికి సంబంధించిన ఉద్యమకారుల మీద ఈ కేసులు పెట్టవద్దని చెబుతూ మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మెట్‌పల్లితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా జరిగితే వాటిని కన్సిడర్ చేయాలని చెప్పి సభ్యులు కోరుతున్నారు.

శ్రీ కె. జానారెడ్డి (హోం శాఖా మంత్రి) ః అధ్యక్షా, నేను దీనిని అర్థం చేసుకున్నాను. పోస్ట్‌పోన్ చేసుకునే అవకాశం లేదు. దీనికి సంబంధించినంతవరకు సమాధానం ఫర్‌ఫెక్ట్. వాళ్లకు కావలసింది ఉపసంహరించుకున్నాము. కాని సభ్యుల ఆవేదన ఇతర కేసులలో ఇదే విధంగా చేస్తున్నారా? చేయాలనేది వారి అభిప్రాయం. కేస్ టు కేస్, ఇతర కేసులన్నీ పరిశీలించడానికి ముఖ్యమంత్రిగారు హౌస్‌లో ఇంతకుముందే సభ్యులందరికీ తెలియజేశారు. ప్రభుత్వం పూర్తిగా పరిశీలించిన తరువాత బషీర్‌బాగ్ మొదలుకొని ఏ కేసులు ఎక్కడెక్కడ వున్నాయో ఇతర కేసులన్నింటినీ పరిశీలించిన తరువాత తగిన సమాధానం ఇస్తాము.

## నెల్లూరు పట్టణంలో బారా షాహిద్ దర్గా

ప్రశ్న నెం. 18(168)

సర్వశ్రీ ప్రభాకరరెడ్డి ఆదాల(సర్వేపల్లి), రాంనారాయణరెడ్డి ఆనం, వివేకానందరెడ్డి ఆనం, శ్రీనివాసులరెడ్డి పోలంరెడ్డి, వెంకటరమణ(ప్రత్తిపాడు) – గౌరవనీయులైన అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తులను సంరక్షించేందుకు జిల్లా కమిటీలను ఏర్పాటుచేస్తున్న విషయం వాస్తవమేనా?

బి. నెల్లూరు పట్టణంలో బారా షాహిద్ దర్గాకు చెందిన భూమి వివాదంలో వున్న విషయం వాస్తవమేనా?

సి. అయితే, ఆ వివాదాన్ని ఎప్పటిలోగా పరిష్కరించడం జరుగుతుంది?

**అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమం, మత్స్యశాఖమంత్రి (శ్రీ ఫరీదుద్దీన్ మొహమ్మద్ ):**

ఎ. అవునండి.

బి. లేదండి.

సి.	ఉత్పన్నం కాదండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, ఈ భూమి వివాదం అనేది చాలా సంవత్సరాల నుంచి సాగుతూ వస్తున్నది. మంత్రిగారు ఈ ప్రశ్న అసలు ఉత్పన్నం కాదని అన్నారు. కాని ఇది ప్రశ్నగానే చాలా సంవత్సరాల నుండి వుండిపోయింది. కాని మంత్రిగారు ఆవిధంగా ఎందుకు చెప్పారో నాకు తెలియదు.

మిస్టర్ స్పీకర్ : మీదగ్గర సమాచారం వుంటే పాస్ ఆన్ చేయండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : నెల్లూరులో సర్వే నెంబరు 552లో ఈ భూమి వుంది. దీనికి గెజిట్ టైటిల్ డీడ్ కూడా వుంది. దీని నెంబరు 2216. ఈ బారాషాహిద్ దర్గాకు సంబంధించి నెల్లూరు టౌన్‌లో సైతం 1.3 సెంట్లు కాగా ఫుల్‌బాగ్ సర్వే నెంబరు 413/2లో వుంది. ఇది కొన్ని కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తి. దాదాపు 300 సంవత్సరముల నుండి ఈ దర్గా అక్కడ వుంటూ వస్తున్నది. 12 మంది మహావీరులు అక్కడ సమాధి చేయబడ్డారు. దానికి ఆర్కాట్ నవాబు ఇనాం భూమిని దాదాపు 16.73 సెంట్లు దాకా కేటాయించడం జరిగింది. ఇదేవిధంగా వక్ఫ్ బోర్డులోను, హైకోర్టులో, సుప్రీం కోర్టులో ఈ కేసు మొన్నటి వరకు నడిచింది. ఈ కేసులో వక్ఫ్ బోర్డు సరిగా అప్పీలు చేయనందువల్ల ఆ కేసు ఎక్స్‌పార్టీ డిక్రీ అయింది. ఈ 16 ఎకరాలు వివాదంలో వుంది. భూదేవమ్మ మరియు 50 మంది .....

మిస్టర్ స్పీకర్ : ఆ వివరాలు మీరు చెప్పారు కదా. ఆ సమాచారాన్ని పాస్ ఆన్ చేయండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అలాగే సర్. దీని ప్రాశస్త్యం చెప్పవలసిన అవసరముంది. ఇక్కడ సంవత్సరమునకు ఒకసారి రొట్టెల పండుగ జరుగుతుంది. దీనికి విదేశీయులు కూడా హాజరవుతుంటారు. ఈ దర్గా దగ్గర భక్తులు రంజాన్ పండుగ, బక్రీద్ పండుగ సమయాలలో ప్రార్థనలు జరుపుతుంటారు. విచిత్రమైన విషయమేమిటంటే ఈ దర్గాకు అటూ, ఇటూ ప్రైవేటు ఆస్తులు లేవు. ఒక భాగంలో సాల్వేషన్ ఆస్తి వుంది. ఎందుకంటే అది అసలు లేదని అనడం వలన నేను ఈ విషయాలను చెప్పవలసిన అవసరముంది. ఈ దర్గాకు ఒక ప్రక్క ప్రభుత్వ కళాశాల, ఒక ప్రక్క చెరువు, మరొక ప్రక్కన రోడ్డు, ఇంకొక ప్రక్క సాల్వేషన్ నేల వుంది. ఈ విధమైనటువంటి పరిస్థితులలో నెల్లూరులో అనాదిగా, చాలా కాలం నుండి ఉధృతంగా జరుగుతున్నాయి. ఈ విషయంలో రెవిన్యూ మంత్రిగారు ఎందుకు ఇంటర్‌ఫియర్ కావలసిన అవసరముంది అంటే ఇది కబ్జాకు గురైంది. ఇవే కాకుండా నెల్లూరులోని వెంగళరావు నగర్‌లో వున్న బరియల్ గ్రౌండ్‌ను సైతం కబ్జా చేసేటటువంటి మహా నాయకులు తయారవుతున్నారు. అదే విధంగా పొత్తూరులో వున్న భూములు కూడా కబ్జా చేసేటటువంటి పరిస్థితులున్నాయి కాబట్టి ఈ 16 ఎకరాల భూమికి ఒక కేర్‌టేకర్‌ను ఏమైనా నియమిస్తుందా, లేదా? కబ్జా చేసినటువంటి పరిస్థితులు వుంటే దోషులను శిక్షించే అవకాశం వుందా, లేదా? మీకు కావాలంటే నా దగ్గర సరైన ఆధారాలు వున్నవి.

మిస్టర్ స్పీకర్ : మీరు దానిని స్ప్లిట్ చేయండి. ఒకటేమో మీరు సమాచారం పాస్ ఆన్ చేస్తూ చెప్పారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : మంత్రిగారికి పూర్తి సమాచారం నేను అందిస్తాను. నేను కోరుకునేదేమిటంటే ఈ 13 ఎకరాల డి స్ప్యూట్ ల్యాండ్‌ను ఓనర్స్‌కు అమ్మడం వలన చాలా ప్రమాదమైన విషయాలు తలెత్తబోతున్నాయి.

శ్రీ ఫరీదుద్దీన్ మొహమ్మద్ : అధ్యక్షా, డిస్ప్యూట్ లేదు. ఆ విషయంలో లోయర్ కోర్టు నుండి హైకోర్టు వరకు వక్ఫ్ బోర్డు కేసు ఓడిపోవడం జరిగింది. ప్రైవేటు పార్టీ ఫేవర్‌లో కేసు గెలవడం జరిగింది. కాబట్టి డిస్ప్యూట్ అనే ఛాన్స్ లేదు. పోరాట

కమిటీని స్థాపించుకొని వాళ్లు రాస్తారోకోలు, ధర్నాలు చేశారు. ల్యాండ్ ఎక్విజిషన్‌కు కలెక్టరు గారు వారికి ప్రపోజల్స్ పెట్టారు. ల్యాండ్ క్లియర్ చేసి ఇవ్వాలని కలెక్టరు గారు ప్రతిపాదించారు. వక్ఫ్ బోర్డులో దాదాపు 7కోట్ల 8 లక్షల రూపాయల విలువ చేసే భూములు ఉన్నాయి. ఆ పైసలు వక్ఫ్ బోర్డు ద్వారా చెల్లించాలని ప్రభుత్వం అడిగింది.

ఉ.10.00

వారు ఆల్టర్నేటివ్ ప్రపోజల్స్ అడిగారు. రంగారెడ్డి, హైదరాబాదు అవుట్‌స్కట్స్‌లో ఏదయినా ల్యాండ్ దానికి సమానంగా ఇస్తే, అప్పుడు మేము విత్‌డ్రా చేసుకొని సదరు ల్యాండ్‌ని దర్గాకి ఇస్తామని బెనిఫిషరీస్ పేర్కొనడం జరిగింది. ఆ విషయం పరిశీలనలో ఉంది. తొందరగా పరిశీలించి ల్యాండ్ కేటాయింపు జరిగే విధంగా ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది. సభ్యులు చెప్పిన సలహాలు తీసుకొని సమస్య పరిష్కారానికి ప్రభుత్వం త్వరగా చర్యలు చేపడుతుంది.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: సింగిల్ సప్లిమెంటరీ, సమాచారాన్ని పాసాన్ చేయండి. ఎప్పటివరకూ పూర్తి చేస్తారని అడుగుతున్నారు.

మహమ్మద్ ఫరీదుద్దీన్: నెల్లూరు జిల్లాలో వక్ఫ్ కమిటి ఫోర్స్‌లో ఉంది. ఆ కమిటి ద్వారా చేయిస్తాము. అవసరమయితే అందులోస్థానిక యం.యల్.ఏని కూడా సభ్యులుగా పెడతాము. ఈ సెషన్ అయ్యేలోపు సమావేశాన్ని ఏర్పాటు చేస్తాము.

## ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలంలో అక్రమంగా గనుల నిర్వహణ

ప్రశ్న నెం: 19 (5)

శ్రీమతి ఎల్. లలిత కుమారి(పలుసేరు)– గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ. ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలంలో అక్రమ గనుల త్రవ్వకాలపై గౌరవ హైకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చిన మాట వాస్తవమేనా?

బి. అయితే, ఆ తరువాత తీసుకున్న చర్య ఏమిటి?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి( శ్రీమతి బి. సబితా రెడ్డి ):**

ఎ. లేదండి

బి. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి ఎల్. లలిత కుమారి: దీని మీద ఎప్పటిలోపు చర్య తీసుకుంటారు.

శ్రీమతి బి. సబితారెడ్డి: అసలు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. చర్య తీసుకోవడానికి అవకాశమే లేదు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మెడికల్ కిట్లు

ప్రశ్న నెం: 20 (149)

సర్వశ్రీ, వెంకటరమణ. ఎం., అదాల ప్రభాకరరెడ్డి, పొలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఆనం వివేకానందరెడ్డి, ఆనం రాంనారాయణరెడ్డి – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ. సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు మెడికల్ కిట్లను సరఫరా చేసిన విషయం వాస్తవమేనా?

బి. అయితే, ఈ సదుపాయాన్ని రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లన్నింటికి విస్తరింపచేయడం జరుగుతుందా?

**సాంఘిక, సంక్షేమ శాఖామంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ):**

ఎ. అవునండి

బి. అవునండి

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: ఈ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మెడికల్ కిట్స్ ఇంత వరకూ ఎన్ని ఇచ్చారు. అసలు ఈ విషయం ఎవరికీ తెలియదు. ఇప్పటివరకూ ఇచ్చిన పరిస్థితి లేదు. అదే విధంగా ' ఏ ' విటమిన్ తక్కువ అనే మాట చాలా చోట్ల బయటపడింది. ఆ విటమిన్ లేనందువల్ల కంటి జబ్బు వచ్చే పరిస్థితి ఉంది. దానికిగాను సరయిన న్యూట్రీషన్ ఫుడ్, విటమిన్‌తో కూడిన మందులు ఏమయినా ఇచ్చారా? ఎక్కడయినా, సాంఘిక సంక్షేమ హాస్టల్ ఉంటే, అక్కడ ఖచ్చితంగా ఆ చుట్టుప్రక్కల ఉండే మొత్తం అపరిశుభ్రత అక్కడే ఉంటోంది. అందువల్ల అక్కడి విద్యార్థులకు ఇంకా ఎక్కువగా జబ్బులు వచ్చే పరిస్థితి ఉంది. ప్రతి ఒక్కరికి చర్మ వ్యాధులు రావడం చాలా కామన్ అవుతోంది. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువెళితే రెండు సార్లు చెకప్ చేసామని అంటున్నారు. కానీ ఒక్కసారి కూడా చెకప్ చేసిన పరిస్థితి లేదు. ఫుడ్ విషయంలో, న్యూట్రీషన్ విషయంలో, టాయిలెట్స్ విషయంలో ఎక్కడా కూడా సరయిన శ్రద్ధ వహించని పరిస్థితి నెలకొని ఉంది. ఈనాడు ఇవన్నీ లేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, బి.సి. వెల్ఫేర్ హాస్టల్స్, గర్ల్స్ హాస్టల్స్ ఉన్నాయి. చాలా దురదృష్టకరమయిన పరిస్థితి నెలకొని ఉంది. ఈ పరిస్థితులను త్వరలో అధిగమించే అవకాశం ఏమయినా ఉందా? కళ్ల జబ్బులతో బాధ పడుతున్న వారికి ఇప్పటివరకూ ఎన్ని కళ్లజోళ్లు పంచారు, ఎక్కడెక్కడ పంచారు? పంచినట్లయితే మేము సంతోషిస్తాము. నిజంగా మెడికల్ కిట్ ఒక్కటయినా ఇచ్చారా, లేదంటే ఎప్పటిలోపు చేస్తారు? కనీసం మన ప్రభుత్వమయినా ఈ కార్యక్రమాన్ని చేపడుతుందా, లేదా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవ సభ్యులు చెప్పింది నాకు తెలిసినంతవరకూ వాస్తవం కాదు. సాంఘిక సంక్షేమ శాఖ క్రింద రాష్ట్రంలో 3,013 హాస్టళ్లు ఉన్నాయి. ప్రతి సంవత్సరం షుమారు ఒక హాస్టల్‌కి రు.1,000 ల చొప్పున మెడికల్ కిట్ ఇస్తున్నాము. జిల్లాలో ఉన్న పర్చేజ్ కమిటి ద్వారా కొనుగోలు చేసి అక్కడున్న హాస్టల్‌కి పంపించడం జరుగుతుంది. సదరు మెడికల్ కిట్ అయిన త రువాత వెంటనే కావలసిన మందులు సప్లయి చేయడం జరుగుతుంది. సంబంధిత ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి ప్రతి నెలా 1,2,3వ తేదీలలో అక్కడున్న హాస్టల్‌ని విజిట్ చేసి విద్యార్థుల ఆరోగ్యం, అక్కడి పరిసరాలు, శానిటేషన్ మొదలైనవన్నీ చూసి తగు సూచనలు ఇస్తూ ఉంటారు. గౌరవసభ్యులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఒకవేళ ఎక్కడయినా జరగడం లేదని అంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి హాస్టల్‌కి మెడికల్ అధికారి వెళ్లినప్పుడు అక్కడి పిల్లల ఆరోగ్య పరిస్థితి, రక్తహీనత మొదలైనవి నోట్ చేసుకోవడానికి ప్రతి హాస్టల్‌కి ఒక ' HAI CARD ' అంటే హెల్త్, అకడమిక్ ఐడెంటిఫికేషన్ కార్డ్‌ని ప్రతి సంవత్సరం సప్లయి చేయడం జరుగుతుంది. ప్రతి నెలా మెడికల్ ఆఫీసర్ హాస్టల్‌కి వెళ్లినప్పుడు సదరు కార్డ్‌లో వివరాలు వ్రాస్తారు. దాని మీద తగు చర్యలు తీసుకోవడానికి మాకు అవకాశం ఉంటుంది. ఆరోగ్యావారోత్సవాలను కూడా ప్రతి సెప్టెంబరులోపు పెడుతూ ఉండడం జరుగుతుంది. గౌరవ సభ్యుల దృష్టికి ఏ

విషయమయినా ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే దాని మీద తప్పక చర్యతీసుకుంటామని తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

నేను మంత్రి అయిన తరువాత ఈ విషయమై తనిఖీ చేయడానికిగాను చిత్తూరు, వరంగల్ జిల్లాలకు వెళ్లాను. అక్కడ పూర్తిగా డైరెక్టర్, డెప్యూటీ డైరెక్టర్, డి.ఎస్.డబ్ల్యు.వొ., ఏ.ఎస్.డబ్ల్యు.వొ., వార్డెన్, డి.యం అండ్ హెచ్.వొ. మొదలైన అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి హాస్టల్స్‌లో మెనూ పాటించాలనీ, ఆరోగ్య పరిస్థితులన్నీ పరిశీలించాలనీ, పరిసరాల పరిశుభ్రతను పాటించాలనీ, పిల్లలను బాగా చూడాలని చెప్పి గట్టిగా తగు సూచనలన్నీ ఇచ్చాను. ఇకముందు ఇటువంటివి ఏవీ జరగవు. ఏదయినా ఉంటే స్పెసిఫిక్‌గా చెప్పమనండి, తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: మంత్రిగారు ఎక్కడ చూశారో ఏమో, మాకు తెలియదు కానీ ఒక్క విషయాన్ని తమరినే ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఒక్కో హాస్టల్‌కి రు.1,000 ల చొప్పున మెడికల్ కిట్ పూర్తి సంవత్సరానికి సరిపోతుందా? వారేమో, మేము ఇచ్చామని అంటున్నారు. కాని అసలు ఇవ్వలేదు. ఎవరికీ మందులు చేరడం లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈనాటివరకూ ఇది జరగలేదు. కనీసం కాంగ్రెస్ హయాంలో అయినా ఈ కార్యక్రమాలు నిర్విఘ్నంగా, ఘనంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గతం గురించి వివరాలు తెలుసుకోలేదు. ఇకముందు ఇటువంటివి పునరావృత్తం కావు. మెడికల్ కిట్‌కి సంబంధించి వారికి ఐడియా లేదేమో, నేను చెబుతాను. అందులో ఉండేవి క్రోసిన్ అంటే పారాసెటమోల్ మాత్రలు, ప్లాస్టర్, సర్జికల్ టేప్, కత్తెరలు మొదలైనవి అంటే ఫస్ట్ ఎయిడ్ మాత్రమే ఉంటాయి. అంతకన్నా ఎక్కువ అయితే వారిని హాస్టల్ నుండి పి.ఏ.సికి తీసుకొని వెళ్లి వైద్యం చేయించడం జరుగుతుంది. ఉదాహరణకు ఏదయినా ప్రమాదమయినవి డయేరియాలాంటివి ఉంటే స్పెషల్ టీమ్‌ని పంపించే అవసరం ఉంటుంది. అప్పుడక్కడ ఆ చర్యలు తీసుకోబడతాయి. ఇంతకుముందు జరిగినవి జరగకుండా చర్యలు తీసుకుంటాము. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో మంచి విద్యాప్రమాణాలు ఉండే విధంగా ప్రయత్నం చేస్తాము.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్మిషన్. తమరి దృష్టికి ఒక పాయింట్ తీసుకురావాలని క్వశ్చన్ అవర్‌లో రైజ్ చేద్దామని అనుకున్నాను. క్వశ్చన్ అవర్‌లో రైజ్ చేయరాదని ఇప్పుడు చెబుతున్నాను. క్వశ్చన్ అవర్ బిగినింగ్‌లో ఒక వైపు హౌస్ డిజ్ ఆర్డర్‌లోఉన్నప్పుడు రెండు క్వశ్చన్స్ కంప్లీట్ చేయడం జరిగింది. ఇది మంచిది కాదు. ఇది బాడ్ ప్రిసిడెంట్ అవుతుంది. ప్రతిసారి హౌజ్ డిజ్ ఆర్డర్‌లో ఉన్నప్పుడు బిజినెస్ చేయడం సరయిన సాంప్రదాయం కాదు. తమరు ఒకసారి రీకన్సిడర్ చేసుకునే అవసరం ఉంది. హౌజ్‌ని ఆర్డర్‌లో పెట్టే అధికారం, హక్కు స్పీకర్‌గారికి ఉంది. హౌజ్ ఆర్డర్‌లోకి వచ్చిన తరువాత కార్యక్రమాలు చేపట్టవచ్చు. ఆర్డర్‌లో లేనప్పుడు మనం బిజినెస్ చేయడం అంటే అది సంధర్భం కాదు. అది పార్లమెంటరీ ప్రొసీడ్జర్ కాదు. ఈ విషయాన్నే తమ దృష్టికి తీసుకురాదలచాను.

మిస్టర్ స్పీకర్: ఈ పాయింట్‌ని పరిగణనలోకి తీసుకుందాము. హౌజ్‌ని ఆర్డర్‌లో పెట్టే బాధ్యత స్పీకర్‌ది. అదే విధంగా ఏ రోజు ఎజెండా, ఆ రోజు పూర్తి చేయాలి. నేను రెండూ బాలెన్స్ చేయాలి. ఇవి రెండూ బ్యాలెన్స్ కావాలంటే నాకు సభ్యుల సహకారం అవసరం. దీనిని దయచేసి సభ్యులందరూ దృష్టిలో పెట్టుకొని తమ తమ అభిప్రాయాలనుకానీ, ప్రొటెస్ట్‌కానీ సమయం ప్రకారంగా చేస్తే బాగుంటుంది. ఉదయం మొదటి ప్రశ్న సభ్యుల రిక్వెస్ట్ మేరకు పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. నౌ జీరో అవర్.

## జీరో అవర్

ఉ. 10.10

శ్రీ ఎం.ఎస్. సత్యనారాయణః అధ్యక్షా, పార్లమెంటరీ ప్రొసీజర్ ప్రకారం అక్కడ 11.00 గంటల నుండి 12.00 గంటల వరకూ క్వశ్చన్ అవర్ అయిపోతుంది. ఒక్క సెకెండ్ కూడా తేడా ఉండదు. డిఫికల్టీ లేకపోతే ఇక్కడ కూడా ఆ రకంగా ఉంటే బాగుంటుంది. గంటలు గంటలు చర్చిస్తూనే పోతున్నారు. నేను కూడా అక్కడ చాలా రోజులు పేనల్ స్పీకర్ స్థానంలో ఉన్నాను మూడు సంవత్సరాలు. అక్కడ చాలా స్ట్రిక్ట్‌గా ఉంది. కొన్ని పద్ధతులు ఉండాలి. మొన్న కండొలెన్స్ వ్యవహారం వచ్చినప్పుడు, కండొలెన్స్ ఫస్ట్ తీసుకోవాలి. దాని కంటే ముందు సభ్యులకు డిస్కషన్‌కి ఎలవ్ చెయ్యడం మంచిది కాదు. మీ దృష్టికి తెస్తున్నాను. ఈ రెండు విషయాలు మీరు కన్సిడర్ చెయ్యండి. ఇతరులకు జీరో అవర్‌లో ఎక్కువ ఛాన్స్ దొరుకుతుంది.

మిస్టర్ స్పీకర్ః టైం ఫిక్సేషన్ అనేది ఒకటి – అడ్జర్న్‌మెంట్ మోషన్, కండొలెన్స్ మోషన్స్‌కి ఏ విధంగా చెయ్యాలనేది నెక్స్ట్ బి.ఎ.సిలో మనం డిస్కస్ చేద్దాము. ప్లీజ్.

శ్రీ డి. ఉమా మహేశ్వర రావు(నందిగామ)ః విజయవాడలో శారదా కాలేజీలోని ఎం.సి.ఎ గోల్డ్ మెడల్ విద్యార్థిని శ్రీలక్ష్మి హత్య జరిగి 48 గంటలు అయింది. నిన్న మా గౌరవ సభ్యులు జీరో అవర్‌లో ప్రస్తావించినా, దాని మీద ఇంత వరకూ ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తల మీద దాడులు జరుగుతుంటే, ఖండించకపోతే, పార్టీ గొడవలు అని అనుకున్నాము కానీ ఇటువంటి సంఘటన మీద ప్రభుత్వం కానీ బాధ్యత గల వారు కానీ స్పందించకపోవడం చాలా సిగ్గు చేటు. విజయవాడలో రాస్తా రోకోలు, ధర్నాలు జరుగుతున్నాయి. దీని మీద ప్రభుత్వ ఉదాసీనత చూస్తుంటే, అసాంఘిక శక్తులకు ఊతం ఇస్తున్నారా అనే భయం వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు బయటకు వెళ్లాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయి. ఒంగోలు, విజయ వాడలలో ధర్నాలు, రాస్తా రోకోలు, రైల్ రోకోలు జరుగుతున్నాయి. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు నవ్వుతున్నారు.

(ఇంటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మోకాలికీ, బోడి గుండుకీ ముడి వేసే కార్యక్రమాలు చెయ్యకండి దయచేసి. ప్లీజ్. This is not correct. ఏ సబ్జెక్ట్ మాట్లాడుతున్నారు? ఏం మాట్లాడుతున్నారు?

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జీరో అవర్‌లో ఇన్ఫర్మేషన్ పాసాన్ చేస్తారు. మినిస్టర్ నోట్ చేసుకుని వారికి తిరిగి సమాధానం పాసాన్ చేస్తారు. You can not keep expressing other members.

శ్రీమతి పి. అరుణః వారు ఈ విధంగా మాట్లాడడం సమంజసం కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. ఉమామహేశ్వర రావుః ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడుగారు ఈ సంఘటన మీద ఖండించి, ఆ కుటుంబ సభ్యులకు సంతాపం తెలియచేశారు. కనీసం ప్రభుత్వం నుంచి బాధ్యత గల వారు ఎవరూ కూడా ఖండించడం కానీ

సంతాపం తెలియచెయ్యడం కానీ చెయ్యకపోవడం భావ్యం కాదు. ఆ మనోహర్‌ని, ఎక్కడయితే సంఘటన జరిగిందో అక్కడకు తీసుకు వచ్చి ఉరి తియ్యాలని విద్యార్థినీ విద్యార్థులు అడుగుతున్నారు. ఏం చెయ్యదలుచుకున్నారు? 48 గంటలయినా ఇంతవరకూ అతడిని అరెస్ట్ చెయ్యలేకపోతున్నారు? ఇంత వరకూ బాధ్యత గల వారు స్పందించలేదు. వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

Sri Komireddy Ramulu : Speaker Sir, these are unnecessary remarks. He is not supposed to make such remarks. The subject is totally different. He should not bring the Chief Minister name into that. I therefore, request the Chair to expunge such remarks from the records.

Mr. Speaker: : I have already gave a ruling earlier stating that the allegations and counter allegations which were found to be against the rules, will be epunged. That ruling was already given.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నిన్న సభ్యులు ఈ విషయం మెన్షన్ చెయ్యడం జరిగింది. నిన్ననే తమరు చెప్పారు. జీరో అవర్‌లో రైజ్ చేసిన ఇష్యూకి మూడు రోజుల లోగా సమాధానం చెప్పాలని నిన్న తమరు చెప్పారు. నిన్న ప్రస్తావించిన తరువాత we are on the job. గౌరవ నీయులైన సభ్యులు ప్రస్తావిస్తూ, గవర్నమెంట్‌కు సిగ్గుచేటు అన్నారు. సంవత్సరం క్రితమే ఆ హత్యకు గురి అయిన అమ్మాయి పోలీస్‌కు కంప్లయింట్ చేస్తే, అప్పుడు సంవత్సరం క్రితం అధికారంలో ఎవరున్నారండీ? ఏం చేస్తున్నారు?

( షేం షేం అంటూ అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

మేము కాదు సిగ్గు పడవలసింది.

శ్రీ పి. కేశవ్: ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విచ్చలవిడితనం పెరిగింది.

శ్రీ కె. రోశయ్య: మాట్లాడే మాట సవ్యంగా ఉండాలి. ఆ అమ్మాయితో పాటు చదువుకునే సోదరీమణులు విలవిలా కన్నీరు పెట్టుకుంటే టీ.వీలలో మాట్లాడుతుంటే మీరు చూడలేదా? గవర్నమెంట్ బాధ్యత గవర్నమెంట్ నిర్వహిస్తుంది. ఇటువంటి దుర్మార్గమైన, నీచమైన చర్యలకు పాల్పడిన వారిని ఉరి తియ్యాలని కూడా అన్నారు. అతని తండ్రి కూడా '' వీడు మనిషి కాడు'' అన్నాడు. కానీ చట్టాలున్నాయి. చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు ఉంటాయి. ఇందులో ఏమరుపాటుగా ఉండే ప్రశ్నే లేదు. ప్రభుత్వం బాధ్యతను గుర్తించి తగు చర్య తీసుకుంటుందని మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్: జీరో అవర్ డిస్కషన్‌లా అవుతోంది.

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER What can I do? I am trying my level best. Zero Hour submission should not get deviated. But if the comments come one side they have to be countered from the other side. I am trying my level best to stop such things. I request all of you to co-operate in that.

శ్రీ పి. జనార్ధన రెడ్డి(ఖైరతాబాదు): అధ్యక్షా, ఆ అమ్మాయిని మర్డర్ చేశారు. క్లాస్‌కు పోయి, హత్య చెయ్యడం జరిగింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. కాలేజీలో చదువుకునే అమ్మాయిని క్లాస్ రూమ్‌లోకి పోయి మర్డర్ చేశారు. జీరో అవర్ అంటే,

మనం కూడా అపోజిషన్‌లో ఉన్నాము. కొన్ని విషయాల మీద అప్పటికప్పుడు పట్టుపట్టాము. వాస్తవమే. రోశయ్య గారు అన్నారు. సంవత్సరం క్రితం జరిగింది, అతని మీద ఏం చర్య తీసుకున్నారని అన్నారు.
ఉ 10.20

అవన్నీ ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని గవర్నమెంట్‌కు చెప్పండి సర్. ఇది చాలా ఇంపార్టెంట్ విషయం. అమ్మాయిల ప్రాణాలకు సంబంధించినది. ఎవరో చేసిన దానికి మనం ఎందుకు భుజాలకు ఎత్తుకోవాలి. నాకు కూడా టెలిఫోన్స్ వస్తున్నాయి. చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. జనం చెబుతున్నారు. చాలా బాధగా, ఆవేదనగా ఉన్నారు. అమ్మాయిలకు రక్షణ లేదు అంటున్నారు. క్లాస్‌లోకి పోయి మర్డర్ చేసిన తరువాత కూడా దోషులను పట్టుకోలేదు. ఆ అమ్మాయి మంచి ఇంటెలెక్చ్యువల్. పి.జి. పాస్ అయింది. డాక్టరేట్ తెచ్చుకుంది. క్లాస్ రూమ్‌లోకి పోయి మర్డర్ చేశారంటే అటువంటి వారిని పట్టుకుని ఉరి వేయడం చాలా అవసరం. ఉదయం రాగానే మా ఇండస్ట్రీస్ మినిస్టర్ గారికి కూడా చెప్పాను. వారం రోజుల వరకు, మూడు రోజుల వరకు ఎందుకు ఆగడం ఇమీడియట్‌గా స్టేట్‌మెంట్ ఇప్పించమని చెప్పాను. నా పర్సనల్ రిక్వెస్ట్. మీరు స్టేట్‌మెంట్ ఇవ్వడం చాలా అవసరం.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఇక్కడ దీనిని రాజకీయం చేయకుండా హౌస్ అంతా ముక్త కంఠంతో ఖండించవలసిన అవసరం ఉంది. జరిగిన సంఘటన చాలా బాధాకరం. ఆ ఇన్సిడెంట్ జరిగిన తరువాత చూస్తే పిల్లలు ఏ విధంగా రియాక్ట్ అయ్యారో మనం గమనించాము. ముఖ్యంగా ఆడపిల్లలు, విద్యార్థి లోకం అంతా చాలా గట్టిగా రియాక్ట్ అవుతూ దీని మీద కఠిన చర్యలు తీసుకోమని నిన్న రాష్ట్రం అంతా ధర్నాలు చేయడం జరిగింది. మనం చేయవలసింది ఇటువంటి సంఘటనలు రాబోయే రోజులలో పునరావృతం కాకుండా ఉండాలంటే మనం అంతా కన్సర్న్ చూపించడం, గట్టిగా ఖండించడం, ఎవరైతే దోషులు ఉన్నారో వారిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తే తప్ప దానికి ఒక నమ్మకం రాదు. ఇప్పుడు జనార్ధన రెడ్డి గారు చెప్పినట్లు ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉన్నారు. వారికి తెలిసిన ఇన్‌ఫర్మేషన్ ఉంటే అది చెప్పడం, అదే మాదిరిగా తీర్మానం పెడితే అందరమూ ఖండిద్దాము. ఖండించడ మే కాకుండా ఎక్కడ ఉన్నా సరే వారిని వీలయినంత త్వరలో పట్టుకుని కఠినంగా శిక్షిస్తే తప్ప రాబోయే రోజులలో స్టూడెంట్స్‌లో కాన్ఫిడెన్స్ రాదు. దయచేసి ఆలోచించవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఇది బాధాకరమైన సంఘటన. ప్రత్యేకించి తోటి విద్యార్థిని నరికిన సంఘటన. అందరమూ చింతించవలసిందే. ఎవరినో ఒకరిని నిందించాలని కాదు. కాని ప్రత్యేకించి ఈ రకమైన సంఘటన పునరావృతం కాకుండా ఉండడం కోసం ఏ రకమైన చర్యలు తీసుకోబోతున్నారు? ఇది డే లైట్ మర్డర్. క్లాస్‌రూమ్‌లో జరిగిన మర్డర్. దీనికి సంబంధించి దోషులు ఇంకా దొరకలేదు అంటే కమిషనర్‌ను అక్కడున్న పోలీసులకు సంబంధించి కొంత శంకించవలసిన అవసరం వస్తుంది. ఇమీడియట్‌గా పట్టుకోవడానికి సాధ్యం కాకపోతే ఎలా? వీటికి సంబంధించి ఈ రకమైన సంఘటనలు అక్కడే కాదు అన్ని కాలేజీలలో దాపురిస్తున్నాయి. ఆడపిల్లలు కాలేజీలకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది. దీనిని ఫర్దర్‌గా జరగకుండా చూడాలి. ఇటువంటి వాటిపైన గతంలో కూడా చర్చించాము. మీరు కూడా ఇటు వైపు ఉన్నారు. వాటికి సంబంధించి ఏమి చేయాలో చూడండి.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి:- అధ్యక్షా, తరగతి గదిలో తోటి విద్యార్థి పోయి హత్య చేయడం అన్నది మొత్తం విద్యార్థి లోకంలో భయ కంపిత వాతావరణం కలుగ జేసింది. బాలికలు రెగ్యులర్‌గా కాలేజీలకు, పాఠశాలలకు వెళ్లడానికి శంకించే పరిస్థితి వచ్చింది అని వారు ఆవేదన పడుతున్నారు. దీనిని సీరియస్‌గా తీసుకోవలసిన అవసరరం ఉంది. తక్షణమే ఎవరైతే క్లాసు రూమలోకి వెళ్లడానికి వారికి సహకరించారో అలాటివన్నీ కూడా సమగ్రంగా దర్యాప్తు చేసి వారి పైన సీరియస్‌గా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా దారుణమైన సంఘటన. దీనిపైన స్థానిక పోలీసులు ఇంత నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. వెంటనే ఆ వ్యక్తిని అరెస్టు చేసే ప్రయత్నం జరగాలి. మొత్తం మీద జరిగిన దాని పైన జాప్యం జరిగితే ప్రభుత్వం పైన అపవాదు వస్తుంది. గత ప్రభుత్వం ఇటువంటి సంఘటనలపైన ఫాలోఅప్ చేసి ఖచ్చితంగా చేసి ఉన్నట్లయితే ఇటువంటివి పునరావృతం అయ్యేవి కావు. ఇప్పటికైనా మన ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని కఠినంగా శిక్షించాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:-అధ్యక్షా,

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:-అధ్యక్షా, నేను సజెషన్ మాత్రమే ఇస్తాను. నాయని నర్సింహా రెడ్డి గారు టి.ఆర్.ఎస్ లో ఉన్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: సెన్సిటివ్ ఇస్యూ. Suggestions are needed.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నేను ఎవరినీ కామెంట్ చేయడం లేదు. నేను మెంబర్‌కి సజెషన్ ఇస్తాను. ఇలాంటి విషయాలు వచ్చినప్పుడు మేము కూడా క్రిటిసైజ్ చేయాలంటే చేయవచ్చు. కానీ రాజకీయం చేయకుండా ఈ సమస్య పైన ప్రతి ఒక్కరు కన్సర్న్ చూపించాలని నేను మాట్లాడితే - కావాలంటే కాంగ్రెస్ పార్టీని పొగుడుకునే అవకాశాలు ఎన్నో ఉంటాయి కాని దీనిని కూడా వారు అవకాశంగా ఉపయోగించుకోవడం మంచిది కాదు. ఇది ప్రజలు గుర్తు పెట్టుకుంటున్నారు. దయచేసి రాబోయే రోజులలో ఇటువంటి సమస్య వచ్చినప్పుడు అందరమూకలసి ఒక పద్ధతి ప్రకారం పోదాము. దయచేసి గుర్తు పెట్టుకోవలసిందిగా నాయని నర్సింహారెడ్డి గారిని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta) : Sir, this is a very sad incident. A girl student was murdered in the very class room. This should be condemned very seriously by one and all. It is not an issue where we can criticise each other or blame each other. It is the responsibility of every body, more so of the Government to see that such incidents should not recur in future. They should be stopped and severe action should be taken against the people responsible for this.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్):- అధ్యక్షా, నిన్నటి రోజు సాయంకాలం నేను ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు దీని కోసం ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తే వెళ్లాను. విద్యార్థి లోకం అంతా ఆందోళన చేస్తున్నది. ఇది సభ్య సమాజం సిగ్గుపడవలసిన సంఘటన. ఇందులో మన పాత్ర కూడా ఉంది ప్రిన్సిపాల్ గారికి ఆ అమ్మాయి నన్ను అనేక రకాలుగా వేధిస్తున్నాడని కంప్లయింట్ ఇచ్చింది. పోలీసు సూపరింటెండెంట్‌కు కంప్లయింట్ ఇచ్చింది. ఆ అమ్మాయి అన్ని రకాలుగా అతని నుంచి తప్పించుకోవడానికి హైదరాబాద్ షిఫ్ట్ అయింది. అయినా కూడా మనం రక్షణ కల్పించలేకపోయాము. ఈ రోజు చాలా సిగ్గుపడవలసిన విషయం. ఈ రకమైన సంఘటన పునరావృతం కాకుండా మనం అందరమూ దీనిని ఖండించవలసిన అవసరం ఉంది. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది దీని పైన న్యాయ విచారణ గాని, హౌస్ కమిటీ గాని వేయాలి. భవిష్యత్తులో ఈ

రకమైన సంఘటనలు జరగకుండా విద్యార్థులకు కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయవలసిన అవసరం ఉంది. న్యాయ విచారణ గాని, హౌస్ కమిటీ గాని వేయండి.

శ్రీమతి డి.కె.అరుణ(గద్వాల్):– అధ్యక్షా, క్లాస్ రూమ్‌లోకి వెళ్లి ఇలాంటి దారుణం చేయడం చదువుకునే అమ్మాయిలను, వారి తలిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసే సంఘటన. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్):– అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య. నేను మాజీ విద్యార్థి నాయకుడిగా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం నుంచి నిర్దుష్టమైన, ఒక సమగ్రమైనవ చట్టం తయారు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఇది కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదు. ప్రతి పక్ష నాయకులు, సభ్యులను అందరమూ దీనిని ముక్త కంఠంతో ఖండించవలసిన అవసరం ఉంది. ఎంతటి పెద్ద వారైనా వారిని పట్టుకుని తక్షణమే శిక్షించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్:– అధ్యక్షా, మొన్న కళాశాలలో జరిగిన సంఘటనకు నిన్న విజయవాడలో అన్ని పక్షాల నాయకులు టిడిపి, సిపిఐ, సిపిఎమ్, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ, స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ అన్నీ కూడా రాస్తా రోకో చేసి ఆందోళన వెలిబుచ్చడం జరిగింది. ఇది మొట్టమొదటి ఇన్సిడెంట్ కాదు. గతంలో గుంటూరులో కూడా జరిగింది. పట్టపగలు ఇక్కడ కళాశాలలో విద్యార్థిని చంపడం అన్నది దారుణం. కంప్లయింట్ ఇస్తే దానిని ఈజీగా తీసుకుని పక్కన పారేయడం జరిగింది. ఎవరైతే ఆడపిల్లలను ఏడిపించే వారు ఉన్నారో వారిని కట్టడి చేసి పోలీసుల అబ్జర్వేషన్‌లో పెడితే ఇటువంటి సంఘటనలు జరగవు. ఇది పార్టీలకు అతీతంగా అందరమూ ఖండించవలసిన అవసరం ఉంది. ప్రతి ఆడపిల్ల భయపడుతున్న పరిస్థితి. అలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తిని ఇమీడియట్‌గా అరెస్టు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఉ.10.30

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, సభ దాదాపు యునానిమస్‌గా Without any inhibitions, without any difference of opinionన్లు ముక్తకంఠంతో అడుగుతోంది. ఇటువంటి సంఘటనలు జరగకూడదు. This is a blot on civilization itself. సమాజంలో ఈ విధంగా జరిగే ప్రతి సంఘటనను గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ అమ్మాయి సంవత్సరం నుండి ఇటువంటి వేధింపుకు గురి అవుతూ , తోటి విద్యార్థులకు, కళాశాల ప్రిన్సిపాల్‌కు రిపోర్ట్ చేసింది. The college is run by a private management. ఆ ప్రిన్సిపాల్ ఏమి చేశాడు? కళాశాల నుండి ఆ అబ్బాయిని బయటకు పంపించే ప్రయత్నం చేశాడా, లేదా? ఆ అబ్బాయి మీద ఎందుకు చర్య ఎందుకు తీసుకోలేదు? ఈ అమ్మాయి పోలీసులకు కంప్లయింట్ చేసింది యిన్‌క్లూడింగ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్. పోలీసులు ఏమి చేశారు? దేవినేని నెహ్రూగారు చెప్పినట్లు ఇటువంటి వేధింపులు , ఇటువంటి సంఘటనలు మన కళ్ల ముందు జరిగినప్పుడు మనం కొంచెం అశ్రద్ధ చేస్తే అది ఎంత దూరం పోతుందో కనబడుతూ వుంది. ఇటువంటి సంఘటనలు మళ్లా జరగకుండా చూసే బాధ్యత కళాశాల మేనేజ్‌మెంట్‌కు తప్పకుండా వుండవలసిందే. కంప్లయింట్ తీసుకున్న పోలీస్ అధికారులకు తప్పకుండా వుండవలసిందే. Definitely, there is dereliction of duty అనేది కళ్లకు కట్టినట్లు కనబడుతోంది. ఇంతకుముందు గౌరవసభ్యులు కిషన్‌రెడ్డి గారు కూడా చెప్పారు ఆ అమ్మాయి హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యే ప్రయత్నం చేసిందనే విషయం . ఇటువంటి వేధింపులకు గురి అవుతూ కాలేజ్‌లో చదవడం కూడా అనవసరం అనే ఆలోచనతో ఆమె కాలేజ్‌కి కూడా వెళ్లడం లేదు. ఆమె ఊరికి వెళ్లే ప్రయత్నం చేసినా ఏ ఒక్కరూ పట్టించుకోకుండా పోవడం అనేది క్షమార్హమైన నేరం కాదు. ఇదేదో ప్రేమయానం అనడానికి వీలులేదు. డెఫినెట్‌గా ఇది శాడిజం . గుంటూరులో కూడా యిటువంటి సంఘటన జరిగింది. మామూలుగా కాలేజెస్‌లో జూనియర్స్‌ని సీనియర్స్ ర్యాగింగ్ చేస్తూ

వుంటారు. ర్యాగింగ్‌లు కూడా చిలవలు పలవలుగా ఎంతెంత దూరం పోయాయో, చివరకు విద్యార్థులు చనిపోయిన విషయాలు కూడా మనం చూస్తున్నాము. We have to have very serious concern about it. జరిగిన సంఘటనకు సంబంధించి చాలా గట్టిగా ప్రభుత్వం చర్య తీసుకోవడం జరుగుతుంది. చట్టం ప్రతి చోటా, ఎక్కడెక్కడ ఏమి జరుగుతుందో వెంటనే వెళ్లి చూసి, ఆలోచన చేసి ప్రతిదీ కంట్రోల్ చేసే ప్రయత్నం కంటే , చట్టమంటే ఒక భక్తి, భయం మొదలైనవి కూడా వుండవలసిన అవసరం ఎంతయినా వుంది. అటువంటి పరిస్థితులు కలుగజేసే ఏర్పాటు తప్పకుండా ప్రభుత్వం చేయాలి. ఎప్పుడైనా యిటువంటి సంఘటనలు జరిగినప్పుడు మనం ముక్త కంఠంతో ఖండించడమే కాకుండా మరలా ఇటువంటి సంఘటనలు జరగకుండా చాలా గట్టి చర్యలు తీసుకుంటాము. ఇందులో ఎటువంటి సందేహం లేదు. హౌస్‌లో ఈసంఘటనను గురించి మెన్షన్ చేయకముందే, సంఘటన జరిగినప్పటినుండి చాలావరకు యిన్వెస్టిగేషన్స్ జరుగుతున్నాయి. దీనికి మూలం ఏమిటో అనే దూరం పోతున్నాము. ప్రతి విషయంలో గవర్నమెంట్‌లో, డిపార్ట్‌మెంట్‌లో డెరలేషన్ ఆఫ్ డ్యూటీ వుంటే , ఎవరు తప్పు చేసినా క్షమించే సమస్యే లేదు. మేనేజ్‌మెంట్ ఆర్ పోలీస్ అధికారులు, ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టేది లేదు. చట్టం చాలా గట్టిగా తన పని తాను చేస్తుంది.

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: ఉమామహేశ్వర రావు గారు జీరో అవర్ అడిగారు. ఇది సెన్సిటివ్ యిస్యూ అయినందున స్పెషల్ మెన్షగా కన్వర్ట్ చేయడం జరిగింది. ఇప్పుడు టీ విరామం కొరకు హౌస్‌ను పది నిముషాలు వాయిదా వేస్తున్నాను.

( సభ ఉదయం 10.34 నిముషాలకు టీ విరామం కొరకు వాయిదాపడింది.)

## THE HOUSE REASSEMBLED AT 10.45 A.M.,
**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

## 2004-2005 వ సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

**MR. SPEAKER:** Minister for Finance will now present the budget.

**MR. SPEAKER:** The House is adjourned to meet again at 8.30 a.m., on 25th June, 2004.

(Then the House adjourned at 11.55 a.m., to meet again at 8.30 a.m., on Friday, the 25th June, 2004)